స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## ప్రవాస భారతీయులు కర్మభూమికి విధేయులుగా ఉండాలి

- భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ డీఎన్ఏలోనే ఉంది
- ముస్లింలు ఉండకూడదని భావించే వ్యక్తి హిందుకాదు..
- యూనివర్సల్ వన్నెస్ సెలబ్రేషన్‌లో మోహన్ భాగవత్ కీలక వ్యాఖ్యలు

2లో..

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 103 | సోమవారం, 31 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 103 | MONDAY, AUGUST 31, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |



## ప్రధాని మోడీకి ఉజ్బెకిస్తాన్ అత్యున్నత పురస్కారం

### 'ఓలి దారాజలి దోస్తలిక్' అందజేసిన ఆ దేశ అధ్యక్షుడు మిర్జియోయెవ్

**తాష్కెంట్:** భారత ప్రధాని నరేంద్ర మోదీకి మరో అరుదైన గౌరవం దక్కింది. ఉజ్బెకిస్తాన్ అత్యున్నత పురస్కారం అయిన 'ఓలి దారాజలి దోస్తలిక్' అవార్డును ప్రధాని మోదీకి అందించింది. ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ ఈ పురస్కారాన్ని మోదీకి ఆదివారం అందజేశారు. మోదీకి దక్కిన 36వ అంతర్జాతీయ పురస్కారం ఇది. ఉజ్బెకిస్తాన్, ఇండియా మధ్య బంధం బలోపేతం కోసం ఈ అవార్డును అంకితమిస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. ఈ అవార్డు దక్కడాన్ని గౌరవంగా భావిస్తున్నానని, రెండు దేశాల మధ్య మైత్రికి ఇది నిదర్శనం అన్నారు. దోస్తలిక్ అవార్డులోని దోస్త్ అంటే స్నేహం, స్నేహితుడు అని మోదీ గుర్తు చేశారు. భారత ప్రజల తరపున ఉజ్బెకిస్తాన్‌కు, ఆ దేశ అధ్యక్షుడికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. మోదీ ప్రస్తుతం ఉజ్బెకిస్తాన్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. శని, ఆదివారాల్లో ఆ దేశ రాజదాని తాష్కెంట్‌లో ఆయన పర్యటన సాగుతోంది. మోదీ పర్యటన సందర్భంగా రెండు దేశాల మధ్య కీలక ఒప్పందాలు, చర్చలు జరుగుతున్నాయి. ముఖ్యంగా వ్యాపారం, వాణిజ్యం, టెక్నాలజీ వంటి రంగాల్లో సహకారానికి, ద్వైపాక్షిక సంబంధాల పెంపునకు ఈ పర్యటన ఉపయోగపడనుంది. ఇరు దేశాల మధ్య యురేనియం సరఫరాకు సంబంధించిన ఒప్పందం కుదిరింది. మరోవైపు ఇండియాపై ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు ప్రశంసలు మిగతా 2లో..

## సాకారం కానున్న 30 ఏళ్ల కల..

### నేడు వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్-1 ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

- మార్కాపురం జిల్లా గంటవానిపల్లి వేదికగా కార్యక్రమం
- ఫీడర్ కాలువ ద్వారా నల్లమలసాగర్‌లోకి నీటి విడుదల
- కృష్ణమ్మకు నేడు సీఎం జలహారతి.. పైలాన్ ఆవిష్కరణ
- అనంతరం ప్రజా వేదిక సభలో ముఖ్యమంత్రి ప్రసంగం
- ట్రయల్ రన్ సక్సెస్



**అమరావతి/మార్కాపురం, ఆగస్టు 30 (వార్త వేదిక సూర్య):** ముప్పై ఏళ్ల కల సాకారం కాబోతోంది. కరువు నేలపై కృష్ణమ్మ పరుగులు పెట్టనుంది. మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలలో దుర్భిక్ష ప్రాంతాలకు తాగు, సాగునీటిని అందించే పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ప్రారంభించనున్నారు. మార్కాపురం జిల్లా గంటవానిపల్లి వేదికగా ప్రాజెక్టు తొలిదశను ఆవిష్కరిస్తారు. ఫీడర్ కాలువ హెడ్ రెగ్యులేటర్ వద్ద నీటిని నల్లమలసాగర్ జలాశయంలోకి విడుదల చేస్తారు. ఈ సందర్భంగా కృష్ణా మిగతా 2లో..

## ప్రైవేటు ఆస్పత్రి నర్సు దారుణ హత్య

- అత్యాచారాన్ని అడ్డుకోవడంతో హత్య
- నర్సును బిహార్ వాసి హత్య చేసినట్లు తేల్చిన పోలీసులు
- ఇంటి కిటికీ లోంచి గదిలోకి వెళ్లి అత్యాచారం చేయబోయిన నిందితుడు
- ప్రతిఘటించడంతో గొంతు నులిమి చంపిన సైనా ఉల్లా
- ఆస్పత్రికి సమీపంలోనే మెకానిక్ షాపులో పనిచేస్తున్న నిందితుడు
- ఆ మెకానిక్ షాపు వెనకే ఆస్పత్రి నర్సింగ్ సిబ్బందికి విశ్రాంతి గదులు
- పహాడీషరీఫ్‌లో నర్సు మృతి కేసులో వీడిన మిస్టరీ
- నిందితుడిని అరెస్టు చేసి విచారిస్తున్న పహాడీషరీఫ్ పోలీసులు
- మృతురాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి వాసి



**హైదరాబాద్, ఆగస్టు 30 (వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ సమీపంలోని పహాడీషరీఫ్ పోలీసు స్టేషన్ పరిధిలో ఒక నర్సు దారుణ హత్యకు గురయ్యారు. తుక్కుగూడలోని ప్రైమ్‌కేర్ ఆస్పత్రిలో పనిచేస్తున్న నర్సు శుక్రవారం రాత్రి తన విశ్రాంతి గదిలో హత్యకు గురయ్యారు. మొదట అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసిన పోలీసులు.. ఆమెను ప్రైమ్‌కేర్ ఆస్పత్రి సమీపంలోని ఒక మెకానిక్ షాపులో మెకానిక్‌గా పనిచేస్తున్న బిహార్‌కు చెందిన సైనా ఉల్లా దారుణంగా హత్యచేసినట్లు గుర్తించారు. ఆదివారం అతడిని అరెస్టు చేశారు. హత్య జరిగిన తీరును పోలీసువర్గాలు వెల్లడించాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలానికి చెందిన మృతురాలు ఈఏడాది జనవరిలో తుక్కుగూడలోని ప్రైమ్‌కేర్ ఆస్పత్రిలో నర్సుగా చేరింది. ఇక్కడ పనిచేసే నర్సుల కోసం ఆస్పత్రికి కొద్దిదూరంలో యాజమాన్యం విశ్రాంతి గదులను ఏర్పాటు చేసింది. శుక్రవారం రాత్రి విధులు ముగించుకున్న ఆమె.. తన గదికి వెళ్లి విశ్రాంతి తీసుకుంటోంది. ఆ గదిలో మృతురాలితో పాటు మరో నర్సు కూడా ఉంటుండగా.. ఆమె ఆ సమయంలో విధుల్లో ఉంది. మిగతా గదుల్లోనూ ఎవరూ లేరు. అది గమనించిన నిందితుడు.. కిటికీ ద్వారా గదిలోకి ప్రవేశించాడు. మృతురాలు గమనించేలోపే ఆమెపై అత్యాచారానికి యత్నించాడు. భయకంపితురాలైన ఆమె కేకలు వేస్తూ ప్రతిఘటించటంతో సైనా ఉల్లా.. ఆమె గొంతు నులిమి దారుణంగా హత్యచేశాడు. శనివారం మరో నర్సు వచ్చి గది తలుపు తట్టగా తీయకపోవడంతో ఆస్పత్రి యాజమాన్యానికి విషయం చెప్పింది. పోలీసులు గది కిటికీ ద్వారా మిగతా 2లో..

## 788కి పెరిగిన మృతుల సంఖ్య

- మొత్తంగా 2,500 మందికి పైగా గల్లంతు
- రంగంలోకి భారత రెస్క్యూ బృందాలు..
- కొనసాగుతున్న సహాయక చర్యలు



**ఖాట్మండూ:** నేపాల్‌లో మృతుల సంఖ్య 788కు చేరింది. మరో 2502 మంది గల్లంతు అయ్యారని ఆ దేశ అధికారులు స్పష్టం చేస్తున్నారు. వీరిలో 933 మంది హైడ్రోపవర్ (జలవిద్యుత్) ప్రాజెక్టు కార్మికులు కాగా, 592 మంది విదేశీయులు, 127 మంది విదేశీ గ్రూపులతో కలిసి ప్రయాణిస్తున్న నేపాల్ పౌరులని మిగతా 2లో..

## ప్రభుత్వ భూములను 'ప్రైవేట్'కు ధారాదత్తం

- ఆజామాబాద్‌లో రూ.500 కోట్ల విలువైన భూమిని 'ప్రైవేట్'కు రూ.87 కోట్లకే కట్టబెడుతున్నారు..
- సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్‌రావు లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 30 (వార్త వేదిక సూర్య):**



ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడం ఆపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు లేఖ రాశారు. హైదరాబాద్‌లోని ఆజామాబాద్‌లో రూ.500 కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కేవలం రూ.87 కోట్లకే కట్టబెడుతున్నారని ఆరోపించా రు. రూ.87 కోట్లు చెల్లించేందుకు ప్రభుత్వ సంస్థ ఆయిల్‌ఫెడ్ సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రైవేట్ వ్యక్తులకే ఇస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. రేవంత్ సర్కారు రియల్ ఎస్టేట్ ఏజెన్సీగా మారిపోయిందని విమర్శించారు.

## నీట్ పీజీ ప్రశాంతం

- దేశవ్యాప్తంగా 1,300 కేంద్రాలు, రాష్ట్రంలో 56 కేంద్రాల్లో పరీక్ష రాసిన విద్యార్థులు
- రంగారెడ్డి జిల్లా శేరిగూడలో మద్యం తాగి పరీక్ష రాసేందుకు వచ్చిన ఓ విద్యార్థి
- గుర్తించిన వెనక్కి పంపిన అధికారులు
- గచ్చిబౌలి-రాయదుర్గం మార్గంలో ట్రాఫిక్ జాంలో చిక్కుకున్న మరో విద్యార్థి
- గ్రీన్ ఛానల్ ద్వారా సకాలంలో పరీక్షా కేంద్రానికి చేర్చిన పోలీసులు
- రాజస్థాన్‌లో పరీక్షకు విద్యుత్ అంతరాయం

**హైదరాబాద్, ఆగస్టు 30 (వార్త వేదిక సూర్య):**



నీట్ పీజీ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. దేశవ్యాప్తంగా సుమారు 2.73 లక్షలకు పైగా అభ్యర్థులు వైద్య ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. 1,300 కేంద్రాల్లో ఎగ్జామ్ నిర్వహించారు. తెలంగాణలో 17,627 మంది దరఖాస్తు చేసుకోగా, 56 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో పరీక్ష జరిగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరకుండా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రంగారెడ్డి జిల్లా శేరిగూడలో ఓ విద్యార్థి మద్యం తాగి పరీక్ష రాసేందుకు వచ్చాడు. మద్యం మత్తులో ఉన్న అతడిని



## తెలంగాణలో 40 రైల్వే స్టేషన్లు అభివృద్ధి

- అంతర్జాతీయ ప్రమాణాలతో పలు ఆధునిక సదుపాయాలు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి
- వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో రూ. 27 కోట్ల వ్యయంతో జరుగుతున్న ఆధునీకరణ, పునర్నిర్మాణ పనుల పరిశీలన

2లో..

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 103
సోమవారం
31 ఆగస్టు, 2026

# సాకారం కానున్న 30 ఏళ్ల కల..

(మొదటి పేజీ తరువాయి)

జలాలకు జలహారతి ఇస్తారు. 30 ఏళ్ల క్రితం 1996 మార్చి 5న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన చంద్రబాబు.. ఇప్పుడు నవ్యాంధ్ర సీఎంగా అదే ప్రాజెక్టును జాతికి అంకితం చేయనుండటం విశేషం. 'వెలిగొండ జలసిరులు–అభివృద్ధికి రెక్కలు' పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తోంది. తీవ్ర వర్షాభావం, అడుగంటిన భూగర్భ జలాలు, ఫ్లోరైడ్ సమస్యలు, సాగునీటి కొరతతో దశాబ్దాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ ప్రాంతానికి వెలిగొండ కేవలం ఒక ఇరిగేషన్ ప్రాజెక్టు కాదు... ఆ ప్రాంత భవిష్యత్తును మార్చే జీవనాధార ప్రాజెక్టు. శ్రీశైలం జలాశయం నుంచి గ్రావిటీ ద్వారా కృష్ణా జలాలను తరలించి నల్లమల సాగర్‌లో నిల్వ చేసి, ప్రధాన కాలువల ద్వారా సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించేలా ఈ ప్రాజెక్టును రూపొందించారు. 53 టీఎంసీల సామర్థ్యం గల వెలిగొండ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, కడప జిల్లాలలోని 30 మండలాల ప్రజలకు ప్రయోజనం కలగనుంది. 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలతో సహా సుమారు 23 లక్షల మందికి తాగునీటి ప్రయోజనం చేకూరనుంది. ప్రాజెక్టు తొలిదశ ప్రారంభం ద్వారా 10.70 టీఎంసీల కృష్ణా జలాలను నల్లమలసాగర్‌కు విడుదల చేయనున్నారు. తొలి విడతలో సుమారు 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రెండో దశ పూర్తయితే పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుంది. వెలిగొండ ప్రాజెక్టుతో కరువు ప్రాంతంలో వ్యవసాయ రంగంలో కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయి. 1996లో శంకుస్థాపన చేసిన వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ ప్రక్రియలో ఎన్నో సాంకేతిక, ఆర్థిక, నిర్మాణ పరమైన సవాళ్లు ఎదురయ్యాయి. 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుగా తీసుకుని పనులను వేగవంతం చేసింది. టన్నెల్ పనులు, ఫీడర్ కాలువలు, హెడ్ రెగ్యులేటర్లు, ఇతర అనుబంధ నిర్మాణాలతో పాటు నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం, పరిహారం చెల్లింపులపై ప్రత్యేక దృష్టి సారించింది. కేవలం 48 రోజుల వ్యవధిలో నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్ల పరిహారం చెల్లించింది. అంతేకాకుండా గెజిట్, జాబితాలో పేర్లు లేని వారికోసం మరో రూ.169 కోట్లు, 2019 తర్వాత 18 ఏళ్ల నిండిన వారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. 30 ఏళ్ల క్రితం చేసిన సంకల్పం ఇప్పుడు సాకారమవుతుండటంతో నాలుగు జిల్లాలలో ముఖ్యంగా మార్కాపురం ప్రాంత ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. మార్కాపురం జిల్లా గడ్డపై సోమవారం కొత్త చరిత్ర ఆవిష్కృతం కాబోతోందంటూ సీఎం చంద్రబాబు ఆదివారం ట్వీట్ చేశారు. నల్లమలకొండలను చీల్చుకుంటూ నల్లమలసాగర్‌లోకి వెళ్లే కృష్ణా జలాలు ఆ ప్రాంత ప్రజల దశాబ్దాల నీటి కష్టాలను సమూలంగా కడిగేస్తాయని పేర్కొన్నారు. మూడు దశాబ్దాల నిరీక్షణకు ముగింపు అంటూ సంతోషం వ్యక్తం చేశారు. 1996లో మొదలుపెట్టిన ప్రాజెక్టు మొదటి దశను పూర్తి చేసి ఇప్పుడు ప్రారంభించే అవకాశం తనకు రావడం తన మనసుకు ఎంతో సంతోషానిస్తోందన్నారు.

### ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్

ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఉదయం 10.15గంటలకు మార్కాపురం జిల్లా దోర్నాల మండ లం గంటవానిపల్లి హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవ వేదికకు చేరుకుంటారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్–1ను ప్రారంభించి పైలాన్ ఆవిష్కరిస్తారు. అనంతరం గంటవానిపల్లిలో బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. సభ అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు తిరుగు ప్రయాణమవుతారు.

### ట్రయల్ రన్ విజయవంతం

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ట్రయల్ రన్ విజయవంతమైంది. ఆదివారం సాయంత్రం దీన్ని నిర్వహించారు. శ్రీశైలం ఎగువ భాగంలో ఉన్న కొల్లంవాగు వద్ద ప్రాజెక్టు గేట్లు ఎత్తి సొరంగ మార్గంలోకి కృష్ణా జలాలను జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో విడుదల చేశారు. అనంతరం గేట్ల పనితీరు, సొరంగంలోకి నీటి ప్రవాహ వేగాన్ని, నీటి తరలింపు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. సొరంగ మార్గం నుంచి కృష్ణా జలాలు ఫీడర్ కాలువ వైపు పరుగులు తీశాయి. ఈ శుభఘడియలను చూసేందుకు ప్రజలు తరలిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, టీడీపీ వై.పాలెం ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు, అధికారులు పాల్గొన్నారు. సొరంగం ద్వారా వచ్చిన జలాలను సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు ఫీడర్ కాలువ ద్వారా నల్లమల సాగర్ రిజర్వాయర్‌కు విడుదల చేస్తారు.

# ప్రవాస భారతీయులు కర్మభూమికి విధేయులుగా ఉండాలి

**న్యూయార్క్:** భారతీయ ప్రవాసులు తాము నివసిస్తున్న దేశానికి విధేయులుగా ఉండాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అధిపతి మోహన్ భాగవత్ పిలుపునిచ్చారు. భారత్ వారి జన్మభూమి అయినప్పటికీ, తాము నివసిస్తూ, పనిచేస్తున్న దేశమే కర్మభూమి అని పేర్కొన్నారు. కర్మభూమి పట్ల తమ బాధ్యతలను ముందుగా నెరవేర్చాలని సూచించారు. అలాగే భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ డీఎన్ఏలోనే అంతర్లీనంగా ఉందని ఆయన అన్నారు. న్యూయార్క్‌లోని మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో శనివారం (స్థానిక కాలమానం ప్రకారం) జరిగిన యూనివర్సల్ వన్నెస్ సెలబ్రేషన్‌లో ఆయన పలు వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతమైన మానవతా సేవ గురించి కూడా భాగవత్ ప్రస్తావించారు. 1996లో హరియాణాలోని చార్ఖీ దాద్రీ వద్ద జరిగిన విమాన ప్రమాదాన్ని గుర్తుచేసుకున్నారు. రెండు విమానాలు ఢీకొన్న ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారని భాగవత్ చెప్పారు. గాయపడిన వారికి చికిత్స అందించడం, మృతదేహాలను వెలికితీయడం, బాధితుల బంధువులకు అంత్య



క్రియల్లో సహకరించడం వంటి సేవలు అందించారని తెలిపారు. ఆ సమయంలో బాధితులు ముస్లింలా, ఇతర మతాలకు చెందినవారా అని తమ స్వయంసేవకులు ఆలోచించలేదని భాగవత్ అన్నారు. మానవత్వంతో స్పందించడమే తమ సంస్థ లక్ష్యమన్నారు. అలాగే భారత్‌లో ముస్లింలు ఉండకూడదని భావించే వ్యక్తి హిందువుగా ఉండలేడని మోహన్ భాగవత్ స్పష్టం చేశారు. భారత్ నుంచి ముస్లింలను వెళ్లగొట్టాలని ఆర్ఎస్ఎస్ కోరుకుంటుందా అని గతంలో కొందరు తనను ప్రశ్నించారని గుర్తుచేశారు. సంస్థపై ఉన్న అపోహలను ఉద్దేశించి భాగవత్ మాట్లాడుతూ, తప్పుడు కథనాల వల్ల ఎన్నో అభిప్రాయాలు ఏర్పడ్డాయని అన్నారు. కానీ ఇతరులు వచ్చి ఆర్ఎస్ఎస్‌ను లోపలి నుంచి చూసినప్పుడే, అవి తప్పులని తేలతాయని అన్నారు. ముస్లింలు లేని భారత్‌ను కోరుకోవడం హిందుత్వం కాదు అని తాను వారికి సమాధానం ఇచ్చినట్లు భాగవత్ తెలిపారు. నేను, నాది అనే ఆలోచనలతో సమస్యలకు పరిష్కారం లభించదని, మనం, మనది అనే భావనతోనే ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. విస్తృత ప్రపంచ, సామాజిక కార్యాచరణకు ఒక మార్గసూచిని వివరిస్తూ, ప్రజల చైతన్యాన్ని మార్చడం ద్వారానే నిజమైన మార్పు వస్తుందని, అదే అంతిమంగా రాజకీయ సంకల్పాన్ని రూపుదిద్దుతుందని భాగవత్ చెప్పారు. నేటి రాజకీయాలు, ముఖ్యంగా ప్రజాస్వామ్యంలో, ప్రజాభిప్రాయంపై ఆధారపడి ఉంటాయని అన్నారు. ప్రజాభిప్రాయం ఉంటే, ఏ రాజకీయ నాయకుడు దానికి వ్యతిరేకంగా వెళ్లడానికి సాహసించడని చెప్పారు. అందువల్ల నేడు ఉమ్మడి అందరు కలిసి సంకల్పం తీసుకున్న తర్వాత, ఈ సమాజాల్లో చర్యలు తీసుకోవాలని, అలాగే అందరూ మొదట స్థానికంగా చర్యలు తీసుకోవాలని భాగవత్ భావిస్తున్నట్లు తెలిపారు.

# నేడే మూసారాంబాగ్ హైలెవెల్ బ్రిడ్జి ప్రారంభం

- ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- మూసీకి 1.5లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా తట్టుకునేలా బ్రిడ్జి నిర్మాణం

**చాదర్‌ఘాట్, ఆగస్టు 30 (వార్త వేదిక సూర్య):** ముసారాంబాగ్–అంబర్‌పేట ప్రాంతాలను కలుపుతూ మూసీ నదిపై రూ.52 కోట్ల వ్యయంతో నిర్మించిన ముసారాంబాగ్ హై లెవల్ బ్రిడ్జిని సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం సాయంత్రం ప్రారంభించనున్నారు. ఇందుకోసం జీహెచ్ఎంసీ అధికారిక యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ శనివారం బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. ఆదివారం ఉదయం నుంచే ఫినిషింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయిస్తున్నారు. హైలెవల్ బ్రిడ్జిని రెండు భాగాలుగా నిర్మిస్తున్నారు. ఇందులో ముసారాంబాగ్ వద్ద ఎడమ వైపు వంతెన(డౌన్ స్ట్రీమ్) నిర్మాణం పూర్తైంది. ఈ బ్రిడ్జిపై పాదాచారులు నడిచేందుకు వీలుగా 3.5 మీటర్ల వెడల్పులో ఫుట్‌పాత్‌ను కూడా నిర్మిస్తున్నారు. అప్రోచ్ రోడ్డు, వీధి దీపాల ఏర్పాటు పనులు దాదాపుగా పూర్తయ్యాయి. బ్రిడ్జి కుడివైపు నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతున్నాయి. కుడివైపు బ్రిడ్జిని వచ్చే ఏడాది నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈలోగా వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ఎడమవైపు బ్రిడ్జిపై నుంచి రాకపోకలను అనుమతించనున్నారు. మూసారాంబాగ్ వద్ద మూసీ నదిపై ఇంతవరకు ఉన్న లో లెవల్ బ్రిడ్జికి 10మీటర్ల ఎత్తు(32అడుగుల)లో ఈ కొత్త హై లెవల్ బ్రిడ్జిని నిర్మించారు. జంట జలాశయాలైన ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాల నుంచి 1.5లక్షల




క్యూసెక్కుల నీటిని విడుదల చేసినా కొత్తగా నిర్మించిన ఈ బ్రిడ్జి తట్టుకోవడంతో పాటు ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం ఉండబోదని ఇంజనీరింగ్ అధికారులు వివరిస్తున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి మూడేళ్ల క్రితం శంకుస్థాపన చేశారు. కాగా, బ్రిడ్జి ప్రారంభోత్సవం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి అంబర్‌పేట జీహెచ్ఎంసీ మైదానంలో బహిరంగ సభలో పాల్గొననున్నారు. మూసీకి వరద వచ్చినప్పుడల్లా ముసారాంబాగ్ లో లెవల్ బ్రిడ్జి మునిగిపోయేది. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయేవి. ఈ సమస్యను పరిష్కరించడానికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం హై లెవల్ బ్రిడ్జిని ప్రతిపాదించింది. 2023 సెప్టెంబరు 24న శంకుస్థాపన చేశారు. తర్వాత ప్రభుత్వం మారడంతో నిర్మాణ పనులు ఆలస్యం అయ్యాయి. 2024, 2025 సంవత్సరాల్లో మూసీ వరద ప్రవాహానికి నిర్మాణంలో ఉన్న ముసారాంబాగ్ బ్రిడ్జి పనులకు కొంత ఆటంకం కలిగింది.




## ప్రధాని మోడీకి ఉజ్బెకిస్తాన్ అత్యున్నత పురస్కారం

(మొదటి పేజీ తరువాయి)

కురిపించారు. మోదీ నేతృత్వంలో ఇండియా అభివృద్ధి చెందుతోందని, రెండు దేశాల మధ్య సంబంధాలు బలపడుతున్నాయని అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ అన్నారు. ఈ పర్యటన ముగిసిన తర్వాత మోదీ కిర్గిస్తాన్ వెళ్తారు. అక్కడ సెప్టెంబర్ 1 వరకు జరిగే ఎస్‌సీవో సదస్సులో మోదీ పాల్గొంటారు. అక్కడ రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మోదీ భేటీ అయ్యే అవకాశం ఉంది.

## ప్రైవేటు ఆస్పత్రి నర్సు దారుణ హత్య

(మొదటి పేజీ తరువాయి)

లోపలికి వెళ్లి చూడగా ఆమె విగతజీవిగా కనిపించింది. ఆమె ముఖం, కాళ్లపై గాయాలు ఉన్నట్లు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మృతురాలిది నిరుపేద కుటుంబం. అంకంపాలెంలోని ట్రైబల్ గురుకుల పాఠశాలలో పదోతరగతి వరకు చదివిన ఆమె.. భద్రాచలం గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తిచేసింది. అనంతరం హైదరాబాద్‌లో నర్సింగ్‌లో శిక్షణ తీసుకుంది. ఆమె తండ్రి కొన్నాళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా.. తల్లి కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తూ వచ్చింది. మృతురాలికి ఒక సోదరుడు ఉన్నాడు. రెండు నెలల క్రితమే వివాహం చేసుకున్న అతడు కూడా గ్రామంలో కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. కుటుంబానికి అండగా ఉండేందుకు ఉద్యోగంలో చేరిన ఆమె.. ఓ మానవ మృగం చేతిలో బలికావటంతో ఆ గ్రామస్తులు షాక్‌కు గురయ్యారు. మృతురాలి అంత్యక్రియలు సోమవారం స్వగ్రామంలో జరగనున్నాయి.

## చిత్రకూట్‌లో జల విలయం

**2 దశాబ్దాల్లో ఎన్నడూ లేనంత వరద**

**భోపాల్, ఆగస్టు 30:** మధ్యప్రదేశ్‌లోని చిత్రకూట్‌లో రెండు దశాబ్దాల్లో ఎన్నడూ లేనంత భారీ వర్షాలు కురుస్తున్నాయి. మందాకినీ నది ప్రమాదకర స్థాయిని మించి 13 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తోంది. దీంతో మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దుల్లోని ఇళ్లు, హోటళ్లు, భవనాలు, ఆలయాలు నీటమునిగాయి. ప్రజలు ఎత్తైన భవనాలపైకి ఎక్కి సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. నయాగావ్‌లోని రామ్‌ఘాట్, హనుమాన్ ధారాలను కలిపే 300 మీటర్ల పొడవైన వంతెనలోని కొంత భాగం కొట్టుకుపోయింది. దీంతో రాకపోకలు స్థంభించిపోయాయి. వరదల కారణంగా రైతులకు భారీ నష్టం వాటిల్లింది. అధికారులు సుమారు వెయ్యిమందిని కాపాడి సహాయ శిబిరాలకు తరలించారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. భారత వైమానిక దళం హెలికాప్టర్ల సాయంతో బాధితులను రక్షించింది. కుండపోత కొనసాగుతుందన్న హెచ్చరికలతో అధికారులు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు.

## ప్రశ్నించిన విద్యార్థులను శిక్షించడం సరికాదు

- అలాంటి చర్యలు రాజ్యాంగానికి శోభను ఇవ్వవు
- సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ వ్యాఖ్యలు
- న్యాయకోవిదులను జడ్జిలుగా నియమించాలని సూచన

**న్యూఢిల్లీ:** భిన్నాభిప్రాయాలను కలిగిన విద్యార్థులను ప్రశ్నించారనే కారణంగా శిక్షించడం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ అన్నారు. స్థిరపడిపోయిన విషయాలతో విభేదించడానికి, ప్రశ్నించడానికి తగిన వేదికగా యూనివర్సిటీలు ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులు స్వేచ్ఛగా ఆలోచించడం యూనివర్సిటీ స్థాయిలోనే ప్రారంభిస్తారని తెలిపారు. ఢిల్లీలో జరిగిన నేషనల్ లా యూనివర్సిటీ పీజీ విద్యార్థుల 13వ స్నాతకోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు. భిన్న దృక్పథాలు, విశ్వాసాలు కలిగిన స్వేచ్ఛా సమాజ నిర్మాణం రాజ్యాంగం లక్ష్యమని, ప్రజా జీవనంలో అసమ్మతికి చోటు ఉన్నప్పుడే అది సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. రాజ్యాంగ రక్షణను పొందే వాక్, భావ, భిన్నాభిప్రాయ స్వేచ్ఛను అసహన మనస్తత్వం నిరాకరిస్తుందని వివరించారు. ప్రముఖ న్యాయ కోవిదులను గుర్తించి సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమించాలని జస్టిస్ భుయాన్ సూచించారు. రాజ్యాంగంలోని 124 (3)(సి) దీనికోసమే ఉద్దేశించినా, గత 70 ఏళ్లుగా ఈ సంప్రదాయానికి దూరం కావడం విచారకరమన్నారు.

## తెలంగాణలో 40 రైల్వే స్టేషన్లు అభివృద్ధి

**వికారాబాద్, ఆగస్టు 30 (వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో రైల్వే మౌలిక వసతులను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం మొత్తం 40 రైల్వే స్టేషన్లను అంతర్జాతీయ ప్రమాణాలతో పునరభివృద్ధి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇందులో భాగంగా వికారాబాద్, తాండూ రు, నాంపల్లి, సికింద్రాబాద్, మౌలాలి, చర్లపల్లి వంటి ప్రధాన రైల్వే స్టేషన్లు సరికొత్త హంగులతో సిద్ధమవుతున్నాయని చెప్పారు. ఆదివారం వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో రూ.27 కోట్ల వ్యయంతో జరుగుతున్న ఆధునీకరణ, పునర్నిర్మాణ పనుల పురోగతిని ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డితో కలిసి ఆయన పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికా రాబాద్ పట్టణం, దాని పరిసర ప్రాంతాల వేగవంతమైన ఎదుగుదలను, ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ స్టేషన్‌లో పలు ఆధునిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నా రు. ప్రయాణికుల సౌకర్యార్థం అధునాతన వెయిటింగ్ హాళ్లు, ప్రత్యేక లాంజ్ సదుపాయాలు కలిస్తున్నట్లు తెలిపారు. వాహ నాల రాకపోకలకు అనువుగా ఆధునిక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో తెలంగాణ రైల్వే రంగానికి రూ.వేల కోట్ల కేటాయింపులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. తెలంగాణలోని రైల్వే లైన్ల మార్గాల విద్యుదీకరణ ప్రక్రియ పూర్తి అయిందన్నారు. రైళ్ల రాకపోకల వేగాన్ని పెంచేందుకు డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్ర ప్లింగ్ (నాలుగు లైన్ల విస్తరణ) పనులు వేగవంతంగా జరుగు తున్నాయన్నరు. రైలు ప్రమాదాల నివారణకు స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన అత్యంత సురక్షితమైన కవచ్, కవచ్ 2.0 రక్షణ వ్యవస్థలను తెలంగాణలో తొలిసారిగా అమ ల్లోకి తెస్తున్నారని కిషన్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్ కేంద్రంగా ప్రస్తుతం 5 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు సేవలు అందిస్తూ హైస్పీడ్ కనెక్టివిటీని గణనీయంగా పెంచాయన్నారు. కాజీపేటలో ఏర్పాటు చేస్తున్న రైల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణం ముగింపు దశకు చేరుకుందన్నారు కిషన్ రెడ్డి. అతిత్వరలోనే ప్రధాని నరేంద్ర మోదీ దీనిని అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రారంభమైతే తెలంగాణలో రైల్వే ఉత్పత్తుల తయారీ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుం దని, స్థానికంగా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని పునరుద్ఘాటించారు. హైదరాబాద్ నగరాన్ని ప్రధాన మెట్రో పాలిటన్ నగరాలైన బెంగళూరు, చెన్నై, పుణేలతో అనుసంధా నించే బుల్లెట్ రైలు సేవలు భవిష్యత్తులో తెలంగాణ రూపురేఖ లను మార్చనున్నాయని కిషన్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో పారిశ్రామిక వేగవంతమైన వృద్ధి చెందుతుందన్నారు. అంతర్ రాష్ట్ర రవాణా, వాణిజ్య బంధాలు మరింత బలపడతాయన్నారు. రాజధాని హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా తెలంగాణ రైల్వే మౌలిక సదుపాయాల రంగాలు సరికొత్త శిఖరాలకు చేరుకుంటున్నాయని అధికారులు వెల్లడించారు.

## 788కి పెరిగిన మృతుల సంఖ్య

(మొదటి పేజీ తరువాయి)

ఎన్‌డిఆర్‌ఆర్ఎంఏ వెల్లడించింది. 20వేల మంది భద్రతా సిబ్బంది భూమార్గం ద్వారా ఇప్పటివరకు మొత్తం 8,730 మందిని సురక్షిత ప్రాంతాలకు చేర్చారు. వైమానిక సిబ్బంది 363 హెలికాప్టర్ ట్రిప్పుల ద్వారా 236 మంది విదేశీయులతో సహా 3,081 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. వరదల్లో చిక్కుకున్న ఒక హైడ్రోపవర్ టన్నెల్ నుంచి 279 మందిని రక్షించారు. మరోవైపు శిథిలాల కింద ఉన్నవారిని రక్షించేందుకు భారత్, చైనా స్పెషల్ రెస్క్యూ బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. కాగా, గుర్తుపట్టలేనంతగా ఛిద్రమైన మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు, సామూహిక అంత్యక్రియలతో నేపాల్‌లో హృదయవిదారక పరిస్థితులు నెలకొన్నాయి. బాధిత ప్రాంతాల కోసం నేపాల్ ప్రభుత్వం అత్యవసర నగదు సహాయాన్ని విడుదల చేసింది. ఇందులో భాగంగా రసువా, నువాకోట్ జిల్లాలకు చెరో 10 మిలియన్ల నేపాలీ రూపాయలు, ధాడింగ్‌కు రూ.5 మిలియన్లు, 15 స్థానిక ప్రభుత్వాలకు కలిపి రూ.67.5 మిలియన్ల చొప్పున కేటాయించింది. టిబెట్‌లోని క్యిరాంగ్ కౌంటీలో 16 మంది మరణించగా 546మంది జాడ గల్లంతైంది. ఆకస్మిక వరదల ధాటికి రసువాలోని అప్పర్ త్రిశూలీ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ టన్నెల్ బురదతో నిండిపోవడంతో, 100 మందికి పైగా కార్మికులు చిక్కుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్, సర్వైవర్ డిటెక్షన్, డీఎన్ఏ పరీక్షల కోసం నేపాల్ చేసిన విజ్ఞప్తి మేరకు భారత్ ప్రత్యేక నిపుణుల బృందాన్ని పంపించింది. టిబెట్‌లో వరద కారణంగా ఏర్పడిన బారియర్ సరస్సు ముప్పు తగ్గినట్లు చైనా నిపుణులు చెప్పడం పెద్ద ఉపశమనం కలిగించింది. ఆ సరస్సులోని నీటిమట్టం క్రమంగా తగ్గుతోందని స్పష్టమైనప్పటికీ, ఆ నీరు పూర్తిగా దిగువకు చేరేవరకు ప్రమాదం పొంచే ఉంటుందని అధికారులు హెచ్చరిస్తున్నారు. దేశాన్ని మళ్లీ గాడిలో పెట్టేందుకు దాదాపు 5 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో సుమారు రూ.40 వేల కోట్లు అవసరమవుతాయని నేపాల్ ప్రభుత్వం అంచనా వేసింది.

## నీట్ పీజీ ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బంది గుర్తించి వెనక్కి పంపారు.గచ్చిబౌలి ట్రాఫిక్‌లో చిక్కుకున్న నీట్ పిజి విద్యార్థి వికాస్‌ను రాయదుర్గం పోలీసులు నిమిషాల్లో ఎగ్జామ్ సెంటర్‌కు చేర్చారు. ఉదయం మారథాన్ రన్‌లో భాగంగా గచ్చిబౌలి – రాయదుర్గం మార్గంలో ట్రాఫిక్ జాం ఏర్పడింది. వికాస్ ట్రాఫిక్ చిక్కుకుపోవడంతో సైబరాబాద్ పోలీసులు ఆయన కోసం గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేశారు. మారథాన్ ట్రాఫిక్‌ను దాటుకుంటూ రాయదుర్గం పోలీసులు గ్రీన్ ఛానెల్ ద్వారా వికాస్‌ను ఎగ్జామ్ సెంటర్ వద్దకు చేర్చారు. గచ్చిబౌలి – రాయదుర్గం మార్గంలో మారథాన్ రన్ ఉన్నందున ట్రాఫిక్ ఉంటుందని సైబరాబాద్ పోలీసులు ముందుగానే ఊహించారు. ఎవరైనా ట్రాఫిక్‌లో చిక్కుకుపోతే కాల్ చేసేందుకు నెంబర్ కూడా ఏర్పాటు చేశారు.

### రాజస్థాన్‌లో పరీక్షకు విద్యుత్ అంతరాయం

అయితే, రాజస్థాన్‌లోని జైపూర్‌లో 2 పరీక్ష కేంద్రాల్లో జరగాల్సిన పరీక్షలను వాయిదా వేశారు. విద్యుత్ అంతరాయంతో పరీక్షలు సజావుగా జరగలేదని, తిరిగి సెప్టెంబర్ 5న పరీక్ష నిర్వహించనున్నట్లు ఎన్‌బీఈఎంఎస్ వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం 3 గంటలకు రీ టెస్ట్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నాయి. పరీక్షా కేంద్రం, సవరించిన అడ్మిట్ కార్డులతో సహా తదుపరి వివరాలు విడిగా తెలియజేస్తామని ప్రకటించాయి. రీ షెడ్యూల్ చేసిన పరీక్ష కేంద్రాల్లో దాదాపు 300 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు. తమిళనాడు, ఢిల్లీ, ఉత్తర్ ప్రదేశ్ సహా పలు నగరాల్లోని విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.



# రంగారెడ్డి




## ఐదు అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

రాజేంద్రనగర్, ఆగస్టు 30 ( వార్త వేదిక సూర్య ) :

రంగారెడ్డి జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం (ఐసీడీఎస్) శేరిలింగంపల్లి ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న 5 అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి మహిళా అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ కవిత పేర్కొన్నారు.

రాజేంద్రనగర్ మండలం పరిధిలోని పాత శివరాంపల్లి, హైదర్‌గూడ, భూపాల్‌నగర్, గండిపేట మండలంలోని హైదర్‌షాకోట--1, బండ్లగూడ పీఎన్‌టీ కాలనీ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయ నున్నట్లు తెలిపారు. అభ్యర్థుల అర్హతలు, ఖాళీల వివరాలు, ఎంపిక విధానం, నియమ నిబంధనలకు సంబంధించిన పూర్తి వివరాలను మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో పొందవచ్చని సీడీపీఓ కవిత తెలిపారు. దరఖాస్తులను ఆన్‌లైన్ విధానంలో మాత్రమే సమర్పించాలని సూచించారు. దరఖాస్తుల ప్రారంభ తేదీ: 31 ఆగస్టు 2026 చివరి తేదీ: 10 నవంబర్ 2026 సాయంత్రం 5 గంటల వరకు. అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సీడీపీఓ కవిత కోరారు.

## పెద్దమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

### -- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఆగస్టు 30 (వార్త వేదిక సూర్య):-



ప్రతి ఒక్కరూ పెద్దమ్మ తల్లి అనుగ్రహం పొందాలని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. డిండి మండలం సింగరాజుపల్లి గ్రామంలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఆధ్యాత్మికత మనిషిలో ప్రశాంతతను, సానుకూల ఆలోచనలను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని పెద్దమ్మ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, సర్పంచ్ మాల్‌రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పొనుగోటి రవీందర్ రావు, నక్క జంగయ్య, గోరంట్ల సైదులు, కడారి సైదులు, రమేష్, మల్లయ్య, రాములు, హరి నాయక్, నిరంజన్, రవి, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఆగస్టు 30 ( వార్త వేదిక సూర్య ):-



కొండమల్లెపల్లి మండలంలోని (వీ డి యన్ )కన్వెన్షన్ హాల్‌లో దేవరకొండ మండలం శేరిపల్లి గ్రామానికి చెందిన ముదిగొండ యాదయ్య--సైదమ్మ దంపతుల కుమారుడు నవీన్ - మౌనిక ల వివాహ వేడుకలకు హాజరైన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నూతన వధూవరులను ఆశీర్వదించి, వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## నూతన వధువు వరులను ఆశీర్వదించిన రమావత్ రవీంద్ర కుమార్, కేతావత్ భీల్యానాయక్

దేవరకొండ ఆగస్టు 3 ( వార్త వేదిక సూర్య ):-

మల్లెపల్లి మండలం లోని విజయ లక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలో గండికోట మౌనిక - నవీన్ లను ఆశీర్వదించిన మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ వారి వెంట పార్టీ నాయకులు దుగ్యాల సర్పంచ్ ఆడెపు నాగేష్ దుగ్యాల మాజీ ఎంపీటీసీ వరికుప్పల లక్ష్మయ్య చెన్నారం సర్పంచ్ తులసి రామ్ నాయక్ బాలు హరినాయక్ ముదిగొండ రాములు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహేశ్వరంలో ఐమాక్స్ లైట్లను ప్రారంభించిన కాకి ఈశ్వర్ ముదిరాజ్



## ఆలయ ప్రాంగణాల్లో వెలుగులు నింపిన కాంగ్రెస్ నేతలు

మహేశ్వరం ఆగస్టు 30 వార్తవేదిక సూర్య

మహేశ్వరం కేంద్రంలోని శ్రీశ్రీ బీరప్ప స్వామి ఆలయం, మహంకాళి మాత ఆలయం సౌడమ్మ మాత ఆలయ ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకి ఈశ్వర్ ముదిరాజ్ ప్రారంభించారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సహకారంతో ఈ లైట్లను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగాళ్ల లాజర్, ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రోళ్ల రాములు ముదిరాజ్, శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ పోతర్ల తిరుపతయ్య యాదవ్, సీనియర్ నాయకులు గదగూటి జంగయ్య ముదిరాజ్, మహేశ్వరం మండల యూత్ కాంగ్రెస్



సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికూడా రాకేష్ ముదిరాజ్, వార్డు ఇన్చార్జులు గదగూటి మహేందర్ ముదిరాజ్, కాకి మల్లేష్ ముదిరాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు ముచింతల శ్రీను కురుమ, గ్రామ పెద్దలు పోల్కం కిష్టయ్య, పోల్కం బాలయ్య, గాజుల శ్రీను, కట్నం బీరప్ప, జోరాల అచ్చయ్య, పుల్కం శ్రీశైలం, ఆశగారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో ఘనంగా సౌడమ్మ బోనాలు



## అమ్మవారికి బోనమెత్తిన మహిళలు - భక్తిశ్రద్ధలతో పూజలు

మహేశ్వరం, ఆగస్టు 30 వార్త వేదిక సూర్య :

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో సౌడమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. మహేశ్వరం గ్రామంలో కొలువైన శ్రీశ్రీ సౌడమ్మ మాత ఆలయంలో ఉదయం నుండి భక్తుల రద్దీ నెలకొంది.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. పసుపు, కుంకుమ, కొత్త చీర, పూలు, పండ్లతో అలంకరించిన బోనాలను నెత్తిన ఎత్తుకుని డప్పు చప్పుళ్లు, పోతురాజుల నృత్యాల మధ్య భక్తి పారవశ్యంతో ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు.

ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు.

అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో . ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పోల్కం బాలయ్య, సర్పంచ్





మునగపాటి నవీన్, ఉప సర్పంచ్ జోరాల రమేష్, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నేడు మహేశ్వరం ఎమ్మార్వో కార్యాలయం నందు రిలే నిరాహార దీక్ష

### భారత్ ఫ్యూచర్ సిటీలో మహేశ్వరంను విలీనం చేసేవరకు పోరాటం ఆగదు: జేపీసీ చైర్మన్ ఓత్తుల రఘుపతి

మహేశ్వరం ఆగస్టు 30 వార్త వేదిక సూర్య

మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలను భారత్ ఫ్యూచర్ సిటీలో విలీనం చేయాలని ఫ్యూచర్ సిటీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) చైర్మన్ ఓత్తుల రఘుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ మేరకు ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో మహేశ్వరం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు ఆయన ప్రకటించారు.

ఈ ప్రాంత అభివృద్ధి కోసం, ఇక్కడి యువత ఉపాధి కోసం, భావితరాల భవిష్యత్తు కోసం మహేశ్వరం ప్రాంతాన్ని పూర్తిగా ఫ్యూచర్ సిటీలో కలపాల్సిందేనని స్పష్టం చేశారు. తమ డిమాండ్ నెరవేర్చని పక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఫ్యూచర్ సిటీలో విలీనాన్ని అడ్డుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ నాయకుల తీరును ప్రజాక్షేత్రంలో ఎండగడతామని ఆయన అన్నారు.

ఈ రిలే నిరాహార దీక్షలను అన్ని పార్టీల నాయకులు, అన్ని గ్రామాల యువకులు, పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలు, మహేశ్వరం నియోజకవర్గ జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జేపీసీ చైర్మన్ ఓత్తుల రఘుపతి పిలుపునిచ్చారు.

## రోడ్డు కుంగిన ఘటనపై వెంటనే స్పందించిన బిజెపి నాయకులు - కొంతం నరేష్

సికింద్రాబాద్, ఆగస్టు 30(వార్త వేదిక సూర్య)



రోడ్డుపై ప్రయాణిస్తున్న సమయంలో కుంగిపోయిన ప్రాంతాన్ని ఈ విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు కొంతం నరేష్ అక్కడికి చేరుకుని ఆయన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. అధికారులతో సమన్వయం చేసుకుని కుంగిపోయిన ప్రాంతం చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేయించి, పాదచారులు, వాహనదారులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కొంతం నరేష్ మాట్లాడుతూ..ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సకాలంలో స్పందించి ప్రమాదాన్ని నివారించేందుకు చర్యలు తీసుకున్న అధికారులకు అభినందనలు తెలియజేశారు.

# డాక్టర్ రాములు నాయక్ సేవలు చిరస్మరణీయం

### -పేద ప్రజల డాక్టర్‌గా ఎంతోమందికి సేవలందించారు

### -- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఆగస్టు 30 (వార్తా వేదిక సూర్య ):-



డాక్టర్ నేనావత్ రాములు నాయక్ పేద ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని, పేద ప్రజల డాక్టర్‌గా ఆయన ఎంతోమందికి వైద్య సేవలు అందించారని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం డాక్టర్ నేనావత్ రాములు నాయక్ ప్రథమ వర్ధంతి సందర్భంగా చందంపేట మండలం గన్నేర్లపల్లి గ్రామంలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన డాక్టర్ రాములు నాయక్ విగ్రహాన్ని రమావత్ రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ డాక్టర్ రాములు నాయక్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. పేద ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ధతో వైద్య సేవలు అందిస్తూ, ఎంతోమందికి అండగా నిలిచారని కొనియాడారు. ఆపదలో ఉన్న వారికి వైద్యం అందిస్తూ ప్రజల మన్ననలు పొందిన ఆయనను ఎప్పటికీ ప్రజలు గుర్తుంచుకుంటారని అన్నారు. డాక్టర్ రాములు నాయక్ భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన అందించిన సేవలు, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం, ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ పదిలంగా ఉంటాయని రవీంద్ర కుమార్ అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, జార్పుల లోక్య నాయక్, వడ్త్య దేవేందర్ నాయక్, కేతావత్ హరిలాల్, వడ్త్య బాలు నాయక్, సర్పంచులు నేనావత్ భరత్, రమావత్ తులసీరాం, కౌన్సిలర్ అజయ్ చంద్ర, మాజీ కౌన్సిలర్ జయప్రకాశ్, నేనావత్ జైపాల్ నాయక్, నేనావత్ నాగార్జున నాయక్, కిషన్ నాయక్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు



www.vaarthavedhikasurya.com వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 103
సోమవారం 31 ఆగష్టు 2026



## బంగారు మైసమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 30 (వార్త వేదిక సూర్య):
జడ్చర్ల పట్టణంలోని కావేరమ్మపేట ఇన్స్ట్రక్షన్ బంగ్లా సమీపంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి.

ఈ ఉత్సవాలకు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో జడ్చర్ల నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సుమతి ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి..

### సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి. రమాదేవి..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 30 (వార్త వేదిక సూర్య):




వి. సుమతి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి. రమాదేవి అన్నారు.

ఆదివారం ఎనుగొండలోని జేజేఆర్ గార్డెన్స్‌లో సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ. రాములు అధ్యక్షతన సుమతి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే అభ్యుదయ భావాలతో పనిచేసిన సుమతి కుల వివక్ష, మతోన్మాదానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని తెలిపారు. ఐద్వా నాయకురాలిగా మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడారని కొనియాడారు.

ప్రభుత్వ ఉద్యోగిగా ఇంజనీర్‌గా పనిచేస్తూనే సీపీఎంకు సేవలందించారని, అనేక రచనలు, వ్యాసాలు చేశారని గుర్తుచేశారు. ఆమె ఆశయాలను కొనసాగించడమే ఘనమైన నివాళి అని అన్నారు.

సంతాప సభకు ముందు సుమతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, సుమతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు : ఎంపీ డీకే. అరుణ..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 30(వార్త వేదిక సూర్య):



మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు మహబూబ్ నగర్ ఎంపీ డీకే. అరుణ తెలిపారు. పింక్ రిబ్బన్ క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఫ్యూయలింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలను నిర్వహించనున్నారు.

బసవతారకం వైద్య బృందం సహకారంతో నిర్వహించే ఈ ఉచిత వైద్య శిబిరంలో మహిళలకు క్యాన్సర్ సంబంధిత స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వైద్య సూచనలు అందించనున్నారు.

సెప్టెంబర్ 2, 3 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పాలమూరు ఎంపీ డీకే. అరుణ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని బాలానగర్ మండలం ఎంపీపి కార్యాలయం, వద్ద ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.

మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించేందుకు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని నిర్వాహకులు కోరారు.

## ఇంజాపూర్ బంజారా సంక్షేమ అసోసియేషన్ పిలుపుతో తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ ప్రతినిధులు



దేవరకొండ ఆగస్టు 30 (వార్తా వేదిక సూర్య ):-
ఇంజాపూర్ బంజారా సంక్షేమ అసోసియేషన్ ఇచ్చిన ప్రత్యేక పిలుపు మేరకు కాలనీలో నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ వేడుకలకు ఇంజాపూర్ కాలనీవాసులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ ఉత్సవాలకు రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు మరియు జాతీయ అధ్యక్షులు కేతావత్ బాబురామ్ నాయక్ అతిథిగా హాజరయ్యారు. వారితో పాటు తుల్జా భవాని నగర్ మాజీ వార్డు సభ్యులు కొర్ర రమేష్, ప్రముఖ నాయకులు రామలింగం,కొర్ర. శంకర్, ఆనంద్, ప్రవీణ్, మోహన్,ఇతర వార్డు సభ్యులు మరియు పలువురు కాలనీ పెద్దలు అతిథులుగా పాల్గొన్నారు.

సంస్కృతిని కాపాడుకోవడం మనందరి కర్తవ్యం:

ఈ సందర్భంగా బాబురామ్ నాయక్ మాట్లాడుతూ.. బంజారా సంక్షేమ సంఘం ఆహ్వానం మేరకు ఈ పవిత్రమైన తీజ్ వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, అన్నదమ్ములు సుఖసంతోషాలతో ఉండాలని ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ తీజ్ అని కొనియాడారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాలు అత్యంత విశిష్టమైనవని, సమాజంలో ఐక్యతను పెంపొందిస్తూ మన ప్రాచీన సంస్కృతిని భావితరాలకు అందించేందుకు ఇలాంటి ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.

?ఈ కార్యక్రమంలో సంప్రదాయ దుస్తులు ధరించిన యువతుల నృత్యాలు, తీజ్ పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం నిర్వాహకులు, కాలనీ పెద్దలు అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో ఇంజాపూర్ బంజారా సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీ మహిళలు, యువకులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరూ పొందాలి



### -- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఆగస్టు 30 (వార్తా వేదిక సూర్య):-
ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరూ పొందాలని, అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆకాంక్షించారు. చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో తిరుమణి పాపయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాలమ్మ అమ్మవారి జాతర, ఉత్సవాల్లో రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... ముత్యాలమ్మ అమ్మవారి కృపతో గ్రామ ప్రజలు, భక్తులందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ప్రజలందరూ ఐక్యంగా, భక్తిశ్రద్ధలతో అమ్మవారి జాతర, ఉత్సవాలను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. గ్రామ ప్రజలకు, భక్తులకు ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, కేతావత్ బిల్య నాయక్, స్థానిక సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి, దేన్యతండ గ్రామ సర్పంచ్ రమావత్ కొండల్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తులసిరాం, బాలు, మద్రు రామారావు, ఉలుపాల పురుషోత్తం రెడ్డి, సిమర్ల శ్రీను యాదవ్, దండేటికార్ ప్రసాద్, కాయితి బచ్చిరెడ్డి, మద్రు శ్రీనివాస రావు, మద్రు సురేందర్ రావు, శివర్ల పర్వతాలు యాదవ్, దాసరి తిరుపతయ్య, తిరుమణి వెంకటయ్య, దాసరి ముత్తయ్య తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సాయం..

### బీఆర్ఎస్ యువనేత అభిమన్యు రెడ్డి..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 30 (వార్త వేదిక సూర్య):
రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన మంగలి కృష్ణయ్య కుమార్తె రాధిక (నవ్యశ్రీ) వివాహానికి బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఆడబిడ్డ వివాహం సందర్భంగా కుటుంబానికి తనవంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ ఆర్థిక సాయం అందించినట్లు అభిమన్యు రెడ్డి తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వివాహ వేడుక సంతోషంగా జరగాలని, నూతన దంపతులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్



కావలి రామకృష్ణ, ఉపసర్పంచ్ రేష్మ నజీమ్ బేగ్, వార్డు మెంబర్ రాచమల్ల యాదగిరి, మంగలి యాదగిరి, సలీం, లింగం, రామకృష్ణ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, యువసేన నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలయాల పునఃప్రతిష్ఠాపన మహోత్సవం..

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 30 (వార్త వేదిక సూర్య):
మహబూబ్‌నగర్ 2వ డివిజన్ పరిధిలోని ఏనుగొండలో శ్రీ అభయాంజనేయ స్వామి, శివాలయాల పునఃప్రతిష్ఠాపన మహోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ముదిరాజ్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నగర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజలపై



స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పెద్దగొల్ల నర్సింహులు యాదవ్, కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## నీట్ పీజీ పరీక్ష ప్రశాంతం

### నీట్ పీజీ పరీక్ష సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 30 (వార్తా వేదిక సూర్య )
జిల్లాలో నిర్వహించిన నీట్ పీజీ పరీక్ష ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్పీఆర్ పాఠశా లలో ఏర్పాటు చేసిన నీట్ పీజీ పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. పరీక్ష కేంద్రంలో సౌకర్యాలను పరిశీలించి, కేంద్ర ఇన్‌చార్జితో పరీక్ష నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నీట్ పి జి పరీక్షకు మొత్తం 180 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, 179 మంది హాజరయ్యారని, ఒకరు గైర్హాజరయ్యారని పరీక్షా కేంద్రం ఇంచార్జ్ కలెక్టర్‌కు వివరించారు. పరీక్ష రాస్తున్న అభ్యర్థులకు తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు తదితర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీసు సిబ్బంది ని ఆదేశించారు. అదనపు సూపరింటిండెంట్ రమేష్ ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాశీమిరెడ్డి ,సిఐ ఆదిరెడ్డి ,పరీక్షల ఇంచార్జ్ ప్రొఫెసర్ ఉపేందర్ కలెక్టర్ వెంట ఉన్నారు.

## శివన్నగూడెం ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలి

### రాచకొండ ఎత్తిపోతల పథకానికి తక్షణమే మంజూరు చెయ్యాలి

### అసెంబ్లీలో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తేవాలని మాజీ మంత్రి హరీష్ రావు కు బాస్కర్ విన్నపం

గట్టుప్పల ఆగస్టు 30.వార్త వేదిక సూర్య:



సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న శివన్నగూడెం ప్రాజెక్టు పనులను ప్రభుత్వం వెంటనే పూర్తి చేయడంతో పాటు, రాచకొండ ఎత్తిపోతల పథకానికి తక్షణమే మంజూరు ఇచ్చేలా రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో గళమెత్తాలని బీఆర్ఎస్ పార్టీ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును ఈఎల్‌వీ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ కోరారు. ఈ మేరకు హరీశ్‌రావును భాస్కర్ స్వయంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. శివన్నగూడెం ప్రాజెక్టు పూర్తయితే ఆయకట్టు రైతులకు సాగునీటి ప్రయోజనం కలగడంతో పాటు, రాచకొండ ఎత్తిపోతల పథకం మంజూరుతో ఈ ప్రాంతంలోని సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ రెండు అంశాలను అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన చర్యలు చేపట్టేలా ఒత్తిడి తేవాలని హరీశ్‌రావును కోరారు.

## యాదయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 30 (వార్త వేదిక సూర్య):





బాలానగర్ మండలం నందారం గ్రామానికి చెందిన అరేళ్ళ యాదయ్య మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు.

ఆదివారం నందారం గ్రామంలోని యాదయ్య స్వగృహానికి వెళ్లిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, కుటుంబ సభ్యులను కలిసి మృతురాలి మృతికి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాదయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తల్లిని కోల్పోవడం తీరని లోటని పేర్కొంటూ, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

# భూత్పూర్‌లో ఘనంగా రక్తదాన శిబిరం..

## మిలాద్ ఉన్ నబీ వారోత్సవాల్లో భాగంగా 40 మంది యువకుల రక్తదానం..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 30 (వార్త వేదిక సూర్య):
మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న మిలాద్ ఉన్ నబీ వారోత్సవాల్లో భాగంగా భూత్పూర్ మున్సిపల్ కేంద్రంలోని సాహితీ హైస్కూల్‌లో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. మసీదు కమిటీ, రెహమత్ నౌజవాన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్, జామే మసీదు ఫేషిమామ్ అహ్మద్ షరీఫ్ ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి ముస్లిం మత పెద్ద ఆఫీస్ ఫయాజుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై స్వయంగా రక్తదానం చేశారు. అనంతరం సుమారు 40 మంది యువకులు రక్తదానం చేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు షర్ఫుద్దీన్, ప్రధాన కార్యదర్శి ఎం.డి. అహ్మద్, నౌజవాన్ కమిటీ అధ్యక్షుడు జమీర్, ప్రధాన కార్యదర్శి అప్సర్‌తో పాటు మైనారిటీ నాయకులు యాసీన్, ఖాసీం, నయుం, సాబీర్, ఖదీర్, అబూబకర్, మైను, ఖాదర్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు. సాహితీ పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ కార్యక్రమానికి సహకరించారు.




# నాగర్‌కర్నూల్





## కిషన్‌రెడ్డికి ఘన స్వాగతం.. బీజేపీ భారీ వాహన ర్యాలీ..

### నేడే పాలమూరు యూనివర్సిటీ నుంచి రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 30 (వార్త వేదిక సూర్య):
మహబూబ్‌నగర్, జడ్చర్ల రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులను పరిశీలించేందుకు కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ సోమవారం జిల్లాకు రానున్నారు. ఈ సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో వారికి ఘన స్వాగతం పలుకుతూ భారీ ఫోర్‌వీలర్ ర్యాలీ నిర్వహించనున్నారు.

ఈ నెల 31న మధ్యాహ్నం 2:30 గంటలకు పాలమూరు యూనివర్సిటీ నుంచి ర్యాలీ ప్రారంభమై పట్టణంలోని ప్రధాన రహదారుల మీదుగా రైల్వే స్టేషన్‌కు చేరుకోనుంది. అనంతరం కిషన్‌రెడ్డి, డీకే అరుణ రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న ఆధునీకరణ పనులను పరిశీలించి, పనుల పురోగతి, ప్రయాణికులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సమీక్ష చేయనున్నారు.

తదుపరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షుల సమావేశం నిర్వహించనున్నారు. పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై నాయకులకు దిశానిర్దేశం చేయనున్నారు.

ర్యాలీలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, పదాధికారులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నవాబుపేట బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కె. గణేష్‌చారి కోరారు.

## 101వ వారానికి చేరిన జేకే కుటుంబ ట్రస్ట్ ఉచిత భోజన కార్యక్రమం..

### మృతుడి కుటుంబానికి బియ్యం, రూ.5 వేల ఆర్థిక సాయం..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 30 (వార్త వేదిక సూర్య):



నవాబుపేట మండల కేంద్రంలో జేకే కుటుంబ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత భోజన కార్యక్రమం ఆదివారం 101వ వారాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుంది. వారాంతపు అంగడి కోసం చుట్టుపక్కల గ్రామాలు, తండాల నుంచి వచ్చే ప్రజలకు ఉచితంగా భోజనం అందించారు.

అదేవిధంగా నవాబుపేట మండల కేంద్రానికి చెందిన కీ.శే. బోడుక ఆంజనేయులు కుటుంబ సభ్యులను జేకే కుటుంబ ట్రస్ట్ చైర్మన్ వి. నరసింహ చారి పరామర్శించారు. దశదిన కర్మ సందర్భంగా ట్రస్ట్ తరఫున 25 కిలోల బియ్యంతో పాటు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.

ఈ సందర్భంగా నరసింహ చారి మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం, పేదలకు సేవ చేయడం ట్రస్ట్ ప్రధాన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## మద్యం వ్యసనంతో మనస్తాపం.. రైతు ఆత్మహత్య

పాల్వంచ,ఆగస్టు 30, (వార్త వేదిక సూర్య)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం మందిరకలపాడు గ్రామంలో ఓ రైతు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన విషాదాన్ని నింపింది.పోలీసుల వివరాల ప్రకారం,మందిరకలపాడుకు చెందిన కుంజ నరసింహారావు (48) గత కొంతకాలంగా మద్యానికి బానిసై వ్యవసాయ పనులకు వెళ్లకుండా ఇంటి వద్దే ఉంటున్నాడు.ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం మద్యం మత్తులో కిందపడటంతో గాయాలపాలై ఇంటికి వచ్చాడు.దీనిపై భార్య జోగమ్మ మందలించగా, మనస్తాపానికి గురైన నరసింహారావు ఇంటి ముందు గదిలో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.సాయంత్రం కుమార్తె ఇంటికి వచ్చి చూడగా నరసింహారావు ఉరికి వేలాడుతూ కనిపించడంతో కుటుంబ సభ్యులు కిందకు దించి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు.అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.మృతుడి కుమారుడు కుంట ఇడమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పాల్వంచ రూరల్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.కుటుంబ సభ్యులు ఎవరిపైనా అనుమానం వ్యక్తం చేయలేదని పోలీసులు తెలిపారు.

# జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించం




-ఇండ్ల స్థలాలు, సంక్షేమం కోసం పోరాటం
-అక్టోబర్ లో పోరాట కార్యాచరణ
-సెప్టెంబర్ లో సభలు, సమావేశాలు
-ఐజెయు సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్

ఖమ్మం, ఆగస్టు 30 (వార్త వేదిక సూర్య)
జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జర్నలిస్టులను సమీకరించి పోరుబాట పడతామని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ హెచ్చరించారు. జర్నలిస్టులు ఎప్పుడు అడిగిన ప్రభుత్వం కాదనడం లేదని కానీ పని కూడా పూర్తి చేయడం లేదని ఖమ్మంలో ప్రభుత్వం కేటాయించిన స్థలం ఉండి అర్హులైన జర్నలిస్టుల జాబితా అధికారుల వద్ద ఉన్నా కూడా -నిర్ణయం తీసుకోవడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) నగర కమిటీ సమావేశం ఆదివారం -స్థానిక మాంగళ్య ఫంక్షన్ హాల్లో జరిగింది. నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వేణుగోపాల్ -మాట్లాడుతూ సుదీర్ఘ పోరాట చరిత్ర ఐజెయు సొంత మని పూర్వపు ఆంధ్రప్రదేశ్లో లో కానీ ఇప్పటి తెలంగాణలో కానీ జర్నలిస్టులకు -అమలవుతున్న ప్రతి సంక్షేమ పథకం ఐజెయు పోరాట ఫలితంగానే వచ్చిందన్నారు. హెల్త్ కార్డుల విషయంలో ఎన్నికల సందర్భంగా హామీ -ఇచ్చారని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డుల ద్వారా జర్నలిస్టులకు వైద్యం అందే ఏర్పాటు చేస్తామన్న హామీని ప్రస్తుత ప్రభుత్వం -నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 400 మంది జర్నలిస్టులు అనారోగ్య కారణాలతో చనిపోయారని ఇప్పటికైనా -అనారోగ్యం బారీన పడిన జర్నలిస్టులను ఆదుకునేందుకు హెల్త్ కార్డులను తక్షణం జర్నలిస్టులకు అందించాలన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ముఖ్యంగా తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల్లో జర్నలిస్టులకు పింఛన్ స్కీంను అమలు చేస్తున్నారని రాష్ట్రంలో కూడా అమలు చేయాలని ఐజెయు డిమాండ్ చేస్తుందన్నారు. ఖమ్మం జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య రెండు దశాబ్దాలుగా పెండింగ్లో లో ఉందని ఐజెయు పోరాట -ఫలితంగా 23 ఎకరాల స్థలాన్ని సొసైటీకి ఇస్తూ గత క్యాబినెట్ తీర్మానం చేసిందని దానిని జర్నలిస్టులకు అందించేందుకు సత్వరం చర్యలు చేపట్టాలన్నారు. ఐజెయు మంత్రుల హామీ మేరకు కొంత సమయం ఇచ్చామని మరింత తాత్సరం చేస్తే పోరాట బాట పడతామన్నారు. సెప్టెంబర్ మాసంలో అన్ని నియోజక వర్గాల సమావేశాలను పూర్తి చేసుకుని అక్టోబర్ లో ప్రభుత్వ తీరును బట్టి పోరాట కార్యాచరణ ప్రకటి స్తామని వేణుగోపాల్ తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, ఇండ్ల స్థలాల సాధన పూర్తి భద్రత లక్ష్యంగా ఐజెయు పని చేస్తుందన్నారు. ఈ -సమావేశంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, సామినేని మురారి, హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి -మహేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం, వీడియో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆలస్యం అప్పారావు, నగర కోశాధికారి ఏలూరి వేణుగోపాల్, నాయకులు మాధవరావు, వివిధ పత్రికల బ్యూరోలు ఎస్ కె మోహీనుద్దీన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# తలసేమియా వ్యాధి నిర్మూలన సామాజిక బాధ్యత

-- తలసేమియా చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన వేడుక
-- సంకల్ప వార్షికోత్సవంలో సీటీసీ అడిషనల్ డీసీపీ ఈ.విజయ్‌బాబు, జీజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బి.కిరణ్ కుమార్

ఖమ్మం, ఆగస్టు 30 (వార్త వేదిక సూర్య)
తలసేమియా వ్యాధి నిర్మూలనకు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఒక బాధ్యతగా పనిచేయాలని, బాధిత చిన్నారులకు అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన వేడుక అని సీటీసీ అడిషనల్ డీసీపీ విజయ్ బాబు పేర్కొన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ 16వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు. సంస్థ ఫౌండర్ అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఈ.విజయ్‌బాబు మాట్లాడుతూ.. కేవలం వార్షికోత్సవాలు జరుపుకోవడమే కాకుండా, తలసేమియా బాధితుల సంఖ్యను తగ్గించేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సంకల్ప సంస్థ గత 16 ఏళ్లుగా అందిస్తున్న సేవలు మార్గదర్శనీయం అని కొనియాడారు. రక్తం కొరతతో ఏ ఒక్క తలసేమియా చిన్నారి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో పోలీస్ శాఖ తరఫున ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తున్నామని, భవిష్యత్తులోనూ తమ మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. రక్తదానం చేయడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడవచ్చనే అవగాహనను ప్రతి ఒక్కరిలోనూ పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. తలసేమియా బాధితులకు మెరుగైన జీవనాన్ని, భరోసాని అందించడమే మనందరి ప్రధాన లక్ష్యం కావాలని ఆకాంక్షించారు.

పిల్లల ఆరోగ్యంతో పాటు ఉన్నత భవిష్యత్తు ముఖ్యం :

సమాజంలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను అధిగమిస్తూ పిల్లలు ఉన్నతమైన భవిష్యత్తును సాధించాలని ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జీజీహెచ్) డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. సొంత కుటుంబ సభ్యుల సమస్యలనే పట్టించుకోలేని వర్తమాన సమాజంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు రవి, అనిత బాధ్యతాయుతంగా పిల్లల సంక్షేమం కోసం సేవలు అందించడం విశేషమన్నారు. పిల్లలను సమాజంలో ఇతరులతో సమానంగా చూడాలని, వారి ఆరోగ్యం, భవిష్యత్తు పట్ల సమాజం సానుకూల దృక్పథంతో ముందుకు రావాలన్నారు.




పిల్లలతో ముఖాముఖి..

కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కిరణ్ కుమార్ తలసేమియా చిన్నారులతో నేరుగా ముచ్చటించి, వారి భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల తమ లక్ష్యాలను సాధించాలని, పూర్తి ధైర్యవంతులుగా ఎదగాలని సూచించారు. ఏఆర్ ఆర్ఐ కామరాజు మాట్లాడుతూ... తలసేమియా చిన్నారులకు ఎప్పుడు రక్తం అవసరమైనా రక్తదానం చేసేందుకు తాము సిద్ధంగా ఉంటామని అన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించే సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థకు సహకారం అందిండం ద్వారా తాము సేవలో భాగం అవుతున్నామని, ఇది మానసిక సంతృప్తినిస్తుందని అన్నారు. అనంతరం రక్తదాతలను, చిన్నారుల కోసం సంస్థకు సహకారం అందిస్తున్న దాతలను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో చిన్నారులు తమ ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.నారాయణమూర్తి, డాక్టర్ లక్ష్మీదీప, సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, ప్రముఖ విద్యావేత్తలు భాగ్య, మమత, సామాజికవేత్త అనురాధ, సంస్థ బాధ్యులు పి.రవిచందర్, పి.ఉదయ్‌భాస్కర్, ఆర్.కస్తూరి, పి.వంశీకిరీటి, సువర్ణకుమారి, ఏఆర్ కానిస్టేబుల్ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయం ...

### విద్యా, వైద్యం, రహదారి, నీటిపారుదల రంగాల అభివృద్ధికి భారీగా నిధులు...

### 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు కృషి....

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన భట్టి

ఖమ్మం, ఆగస్టు 30 (వార్త వేదిక సూర్య)
దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారురూ మండలం లో ప్రజలకు అవసరమైన రహదారులు, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వ్యవసాయ రంగాలకు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు ఆదివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

మండలంలోని కొదుమూరు ఎస్సీ కాలనీలో రూ.66 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, లచ్చగూడెంలో రూ.29 కోట్లతో నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణానికి, రూ.1.75 కోట్లతో లచ్చగూడెం --నేరడ పీఆర్ రహదారి వరకు చింతకాని-- వందనం ఆర్అండ్‌బీ రహదారి నుంచి బీటీ రోడ్డు నిర్మాణానికి, రూ.7 కోట్లతో లచ్చగూడెం-- అనంతారం బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు చింతకాని ఎస్సీ కాలనీలో రూ.44 లక్షలతో, నాగిలిగొండ ఎస్సీ కాలనీలో రూ.85 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, నాగిలిగొండ నుంచి తూటికుంట్ల వరకు రూ.5.25 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ నేటి ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజా సంక్షేమం కోసం అనేకకార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు రాష్ట్రంలోని కోటి 6 లక్షల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, 53 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి పథకం క్రింద నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచామని తెలిపారు.

ఇండ్లు లేని నిరుపేదలకు ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఇప్పటి వరకు 7 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు నిరుద్యోగ యువత కోసం తొలి ఏడాదిలో 70 వేలకు పైగా నియామక పత్రాలు పంపిణీ చేశామని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతు భరోసా క్రింద రికార్డు సమయంలో రూ.9 వేల కోట్ల పెట్టుబడి సహాయాన్ని కేవలం 9 రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని అన్నారు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా మొదటి తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని తెలిపారు.

గత ప్రభుత్వం పెట్టిన వేల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులను క్లియర్ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది పేద విద్యార్థులకు అల్పాహార పథకాన్ని ప్రారంభించామని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించామని చెప్పారు.

విద్యా వ్యవస్థ ప్రక్షాళనకు చర్యలు:

విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ 100 ఇంటిగ్రేటెడ్ గురుకులాలను మంజూరు చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఒక్కో ఇంటిగ్రేటెడ్ గురుకులాన్ని రూ.200 కోట్ల నిధులతో 25 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్నా మని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ విద్యార్థులు చిన్ననాటి నుంచే ఒకే కుటుంబంలా కలిసి చదువుకునేలా ఈ పాఠశాలలను నిర్మిస్తున్నామని, తద్వారా సామాజిక మార్పుకు నాంది పలుకుతున్నా మని తెలిపారు. తెలంగాణలో మరో 100 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను మంజూరు చేశామని అన్నారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచామని తెలిపారు.

రోడ్లు, నీటిపారుదల, వైద్య రంగాలకు భారీగా నిధులు:

రాష్ట్రంలోని రహదారి నెట్‌వర్క్‌ను బలోపేతం చేసేందుకు రూ.90 వేల కోట్లతో పలు ప్రణాళికలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణ పనులకు మరో రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అవసరమైన భూసేకరణను పూర్తిచేయడానికి భారీ ఎత్తున నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు అత్యాధునిక ఆసుపత్రులను అందుబాటులోకి తీసుకొస్తున్నామని, అదనంగా 14 వేల పడకలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు.

మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు.. ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ భీమా:

మహిళా సంఘాలకు ప్రతి సంవత్సరం రూ.20 వేల కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలను వడ్డీ లేకుండా అందిస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. వడ్డీ లేని రుణాల పరిమితి ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు ప్రభుత్వం పెంచిందని తెలిపారు రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ బీమా పథకం క్రింద రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని అన్నారు దేశంలో మరేరాష్ట్రంలో లేని విధంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు వ్యతిరేకంగా కొంతమంది రాజకీయ వ్యక్తులు కృషి చేస్తున్నారని, వారి వలలో ప్రజలు పడవద్దని డిప్యూటీ సీఎం సూచించారు 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేస్తామని, అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన అజెండా అని, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోందని డిప్యూటీ సీఎం తెలిపారు 2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేసేందుకు బాటలు వేస్తున్నా మని అన్నారు ప్రపంచంలో అభివృద్ధి చెందిన జపాన్, కొరియా వంటి దేశాల తో తెలంగాణ పోటీ పడే విధంగా రాష్ట్రాన్ని నిలిపేందుకు ముఖ్యమంత్రి నాయ కత్వంలో క్యాబినెట్, ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేస్తున్నామని తెలిపారు.

వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 103
సోమవారం 31 ఆగష్టు 2026




# నాగార్జున వందో సినిమా

## కింగ్ 100 గ్లింప్స్ విడుదల

అక్కినేని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నాగార్జున కెరీర్‌లోని ప్రతిష్టాత్మక 100వ సినిమా సందడి మొదలైంది. 'కింగ్ 100'గా ప్రచారంలో ఉన్న ఈ ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన టైటిల్‌ని గ్లింప్స్ ద్వారా రివీల్ చేశారు. సినిమా టైటిల్‌ని 'కింగ్ 100' అని పెట్టడం గమనార్హం. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై అక్కినేని ఫ్యామిలీ నిర్మాణంలో తమిళ దర్శకుడు రా కార్తీక్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. నేడు నాగార్జున పుట్టిన రోజు సందర్భంగా సినిమా ఫస్ట్ గ్లింప్స్ ని రిలీజ్ చేసారు. మనుషుల్లో రెండు రకాలు.. ఒకటి డబ్బున్న వాళ్లు, మరొకటి డబ్బు లేని వాళ్లు అనే పవర్ ఫుల్ డైలాగ్‌తో నాగార్జునని పరిచయం చేశారు. గ్లింప్స్ చూస్తుంటే డబ్బు లేని ఓ పేదవాడు కసిగా ఎదిగి, మోసాలు చేస్తూ బాగా సంపాదించి కింగ్ స్థాయికి ఎలా ఎదిగాడు అనేది చిత్రంలో చాలా ఇంట్రెస్టింగ్‌గా చూపించనున్నట్టు అర్థమవుతుంది. మరోవైపు చిత్రంలో ఫాదర్ ఎమోషన్ కూడా ఉండబోతుంది అని, నాగార్జున ఇందులో ఫ్లాష్ బ్యాక్ లో యంగ్ వర్షన్ లో కూడా కనిపించబోతున్నట్టు అర్థమవుతుంది. చిన్న గ్లింప్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తిని రేపుతోంది. కేవలం కొద్ది సెకన్ల వీడియోతోనే చిత్రంపై భారీ హైప్‌ను క్రియేట్ చేయడంలో మేకర్స్ సక్సెస్ అయ్యారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో మరో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్న అంశం టబు ఎంట్రీ. గతంలో నాగార్జున, టబు కలిసి నటించిన 'నిన్నే పెళ్లాడుతా', 'ఆవిడా మా ఆవిడే' వంటి సినిమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చాలా ఏళ్ల తర్వాత ఈ హిట్ జోడీ మళ్లీ ఒకే సినిమాలో కనిపించబోతుండటంతో అభిమానుల్లో ప్రత్యేకమైన ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో టబు పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, కథను మలుపు తిప్పే పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో ఆమె కనిపించనున్నారని సమాచారం. దీంతో నాగ్-టబు కాంబినేషన్‌పై అంచనాలు భారీగా పెరిగాయి. 'నితమ్ ఒరు వానమ్' చిత్రంతో దర్శకుడిగా తనదైన గుర్తింపు తెచ్చుకున్న రా కార్తీక్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. భావోద్వేగాలకు, కమర్షియల్ ఎలిమెంట్స్‌కు సమాన ప్రాధాన్యం ఇస్తూ నాగార్జున 100వ సినిమాను ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. గ్లింప్స్‌ను బట్టి చూస్తే, దర్శకుడు ఈసారి ఫీల్‌గుడ్ కథకు భిన్నంగా మిస్టరీ, యాక్షన్ అంశాలతో కూడిన కథను ఎంచుకున్నట్లు అంచనా వేస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్‌కు రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీని డిసెంబర్ 24న విడుదల చేయనున్నట్టు గ్లింప్స్ తో తెలియజేశారు.







# ప్యారడైజ్ నుంచి యెష నాగుల కట్టమీద పాట విడుదల




నేచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ పాన్ ఇండియా మూవీ 'ది ప్యారడైజ్' నుంచి మేకర్స్ క్రేజీ అప్‌డేట్‌ను అందించారు. ఈ చిత్రం నుంచి రెండో సింగిల్‌గా మోస్ట్ పాపులర్ ఫోక్ సాంగ్ అయిన 'యెష నాగుల కట్ట మీద' పాటను డిజిటల్ వేదికగా విడుదల చేశారు. తెలంగాణ నేటివిటీని ప్రతిబింబించేలా సాగే ఈ జానపద గీతాన్ని సినిమాలో మరింత మాస్ వైబ్‌తో రీమిక్స్ వెర్షన్‌గా తెరకెక్కించారు. ఇప్పటికే సోషల్ మీడియాలోనూ, ప్రజల నోళ్లలోనూ నానుతున్న ఈ పాటకు అనిరుధ్ రవిచందర్ అందించిన రాకింగ్ మాస్ బీట్స్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. 'దసరా' బ్లాక్‌బస్టర్ తర్వాత నానితో పాటు తెరపై ఈ పాటకు రాబోయే మాస్ స్టెప్స్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చుతున్నాయి. ఈ క్యాచీ సాంగ్‌కు కాసర్ల శ్యామ్ సాహిత్యాన్ని అందించగా, జంగి రెడ్డి మరియు సింగర్ ప్రభ తమ శక్తివంతమైన గాత్రంతో ప్రాణం పోశారు. ఎస్.ఎల్.వి. సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 24, 2026న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మహేంద్రగిరి వారాహి ట్రైలర్ విడుదల







టాలీవుడ్ నటుడు సుమంత్ హీరోగా, సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న డివోషనల్ మిస్టరీ థ్రిల్లర్ 'మహేంద్రగిరి వారాహి' ఈ సినిమాకు సంబంధించిన థియేట్రికల్ ట్రైలర్‌ను శుక్రవారం చిత్రబృందం విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఇక రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్, బ్రిడ్జ్ ఫిలిమ్స్ బ్యానర్లపై లక్ష్మణ్, కలిపు మధు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్ర ట్రైలర్‌ను ప్రముఖ డైరెక్టర్ వెంకీ అట్లూరి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. పరమశివుడి ఆజ్ఞతో మహేంద్రగిరిలో కొలువుదీరిన గ్రామదేవత 'వారాహి మాత' నేపథ్యంతో ఈ కథ సాగుతుంది. మహేంద్రగిరి రాజకుటుంబానికి చెందిన వారు గత 150 ఏళ్లుగా అనుమానాస్పద స్థితిలో వరుసగా మరణిస్తుండటం, ఇదంతా అమ్మవారి శాపం వల్లే జరుగుతోందనే నమ్మకం చుట్టూ ఈ ట్రైలర్ ఆద్యంతం ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఆ రహస్యాన్ని ఛేదించేందుకు హీరో సాహసించే తీరు సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో వారాహి మాతగా నటి ఐశ్వర్య రాజేష్ అలరించనుండగా, 'స్టార్ బాయ్' సిద్ధు జొన్నలగడ్డ ఒక కీలక పాత్రలో ట్రైలర్‌లో సర్ ప్రైజ్ ఎంట్రీ ఇచ్చి అంచనాలను అమాంతం పెంచేశారు. వీరితో పాటు మీనాక్షి గోస్వామి, మాళవిక నాయర్, బ్రహ్మానందం, వెన్నెల కిశోర్, రాజీవ్ కనకాల తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్న ఈ సోషియో-ఫాంటసీ థ్రిల్లర్‌ను ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 11, 2026న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. వారాహికి ఎదురెళ్లి ఈ శాపాన్ని తప్పిస్తాను' అంటున్నారు సుమంత్. మహేంద్రగిరి రాజ వంశస్థులకు వారాహి అమ్మవారి శాపం ఎలా తగిలింది? అందుకు కారణం ఏంటి? మరి అన్నట్లుగానే ఆ శాపం ఏంటో కథానాయకుడు కనుగొన్నాడా? శాప విమోచనకు ఏం చేశాడు? అన్నది తెలియాలంటే 'మహేంద్రగిరి వారాహి' చూడాల్సిందే. సుమంత్ హీరోగా దర్శకుడు సంతోశ్ జాగర్లపూడి తెరకెక్కించిన సోషియో ఫాంటసీ చిత్రమిది. ఐశ్వర్య రాజేశ్, మాళవికా నాయర్, తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీ సెప్టెంబరు 11న విడుదల కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం ట్రైలర్ విడుదలైంది. ఆద్యంతం థ్రిల్ పంచేలా మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది.



# బేబీమూన్ ట్రిప్‌ను ఎంజాయ్ చేస్తోన్న సామ్

ప్రస్తుతం సమంత తల్లికాబోతున్న ఆనందంలో ఉన్నారు. ఒకవైపు బేబీమూన్ ట్రిప్‌ను ఎంజాయ్ చేస్తోన్న సామ్.. మరోవైపు వ్యాయామం చేస్తూ అభిమానులతో ఫొటోలు పంచుకుంటున్నారు. తాజాగా ఇన్‌స్టా వేదికగా ఫ్యాన్స్‌తో ముచ్చటించారు. కొందరు తల్లులు ఆమెకు సలహాలు ఇవ్వగా.. మరికొందరు ఆమెతో వారి అనుభవాలు పంచుకున్నారు. బేబీ కోసం కావాల్సిన వస్తువులన్నీ కొన్నాను. వాటిని చూస్తుంటే కాస్త కంగారుగా ఉంది. అందుకే ప్రస్తుతానికి వాటిని ప్యాక్ చేసి ఆ బ్యాగ్‌ను ఒక లాప్‌టాప్ స్టాండ్‌గా వాడుతున్నానన్నారు. ప్రెగ్నెన్సీతో ఉన్నప్పటి నుంచి నాకు కలలు వస్తున్నాయి. మీకు కూడా వస్తున్నాయా అంటూ ప్రశ్నలు వేస్తున్నారు. నిజంగానే.. ఈ విచిత్రమైన కలల గోల ఏంటో అర్థం కావట్లేదు.

మరోవైపు11 కేజీలు పెరిగానన్నారు. కొత్తగా తల్లి అయిన తర్వాత చాలా మార్పులు వస్తాయట.

నేను ఆ క్షణాల కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను. పుట్టినవారికి పాలు పట్టడం, జోలపాడి నిద్రపోయేలా చేయడం.. ఈ పనులు ఫుల్ టైమ్ జాబ్‌లా మారిపోతాయి. అది చాలా అందమైన, గొప్ప అనుభూతి. జీవితాన్ని మార్చే అనుభవం. మాతృత్వం ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుంది. మాతృత్వం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఇప్పటి వరకు తెలియదు. నేను ఊహించలేదు కూడా. మంచి విషయాన్ని తెలిపారు. ధన్యవాదాలు అంటున్నారు. పుట్టబోయే బిడ్డకు ఏం పేరు పెడతారంటే ..ఓ పేరును ఎంచుకోవడం చాలా కష్టం.. దీనికి మీ అందరి సహాయం కావాలి. స్కానింగ్ రిపోర్ట్స్ వచ్చేదాక చాలా టెన్షన్‌గా ఉంటుంది. అయితే ఈ కొత్త దశను పూర్తిగా ఆస్వాదిస్తున్నానని సమంత ఆనందంగా చెప్పారు.

# ఇరుముడి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమ్‌కు రెడీ




మాస్ మహారాజా రవితేజ హీరోగా, ప్రతిభావంతుడైన దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన హార్ట్ టచింగ్ బ్లాక్‌బస్టర్ చిత్రం 'ఇరుముడి' . ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అత్యున్నత ప్రమాణాలతో నిర్మించిన ఈ చిత్రం ఆగస్ట్ 21న ప్రేక్షకుల ముందుకు వచ్చి అనూహ్య విజయాన్ని సొంతం చేసుకుంది. మొదటి రోజు నుంచే అద్భుతమైన పాజిటివ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి కలెక్షన్లతో దూసుకుపోతోంది. రవితేజ కెరీర్‌లోనే ప్రత్యేకమైన చిత్రంగా నిలిచిన 'ఇరుముడి', భావోద్వేగాలతో కూడిన కంటెంట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తూ ఘన విజయంతో సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. పాన్-ఇండియా స్థాయిలో విడుదలైన యశ్ 'టాక్సిక్' వంటి భారీ బ్జడెట్ చిత్రం బరిలోకి దిగినప్పటికీ, 'ఇరుముడి' క్రేజ్ ఏమాత్రం తగ్గకపోవడం విశేషం. ఆ పోటీని సైతం తట్టుకుని రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్‌లోనూ హౌస్‌ఫుల్ బోర్డులతో స్టాం÷-రగ్ కలెక్షన్లను రాబడుతోంది. రవితేజ మార్క్ ఎనర్జీతో పాటు త్రినాథ్ పాత్రలో ఆయన పండించిన ఎమోషన్స్, శివ నిర్వాణ టేకింగ్, జీవీ ప్రకాశ్ సంగీతం సినిమా విజయానికి ప్రధాన బలంగా నిలిచాయి. థియేటర్లలో ఇంకా కలెక్షన్ల సునామీ కొనసాగుతున్న తరుణంలోనే, ఈ చిత్ర డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులకు సంబంధించిన ఆసక్తికరమైన సమాచారం బయటకు వచ్చింది. ÷ూజా సమాచారం ప్రకారం, ప్రముఖ దిగ్గజ ఓటీటీ ఎ÷-లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్' ఈ చిత్ర డిజిటల్ రైట్స్‌ను భారీ ఫ్యాన్సీ ధరకు దక్కించుకుంది. థియేట్రికల్ రన్ ముగిసే సమయానికి, అంటే సెప్టెంబర్ 18 నుంచి 'ఇరుముడి' చిత్రాన్ని నెట్‌ఫ్లిక్స్‌లో అధికారికంగా స్ట్రీమింగ్ చేయనున్నట్లు తెలుస్తోంది. సినిమా విడుదలైన నాలుగు వారాల విండో తర్వాత తెలుగుతో పాటు ఇతర ప్రధాన భాషల్లో కూడా ఇది అందుబాటులోకి రానుంది.



# చౌటుప్పల్‌లో బోనాల పండుగ దృశ్యాలు









# యాదాద్రి భువనగిరి

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబ



**భువనగిరి టౌన్ ఆగస్ట్ 30, వార్త వేదిక సూర్య :**జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం నాడు భువనగిరి పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నరు ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి ఆదుకోవాలని,కార్పొరేట్ హాస్పిటల్లో హెల్త్ కార్డులు చెల్లుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని,జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని,విధి నిర్వహణలో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు 20 లక్షలతో ఎక్స్‌గ్రేషియా మరియు ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని,జర్నలిస్టులపై దాడులు జరగకుండా జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసి, టీజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న, జిల్లా కార్యదర్శి మల్లేశం, ఆలేరు మండల అధ్యక్షులు సిద్దులు, బీబీనగర్ మండల అధ్యక్షులు మహేష్, గుండాల మండల అధ్యక్షులు నరేష్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు రాజు, తుర్కపల్లి మండల అధ్యక్షులు బురాన్, నరసింహ రవి పాల్గొన్నరు

## చేయూత పెన్షన్ దరఖాస్తుల గడువు పెంచాలి

- అర్హులైన నిరుపేదలకు మరో అవకాశం కల్పించాలి: డా. భూక్య సంతోష్ నాయక్



**భువనగిరి టౌన్ ఆగస్టు 30:,వార్త వేదిక సూర్య :** అర్హులైన నిరుపేదలకు అందించే చేయూత పెన్షన్ దరఖాస్తుల గడువును ప్రభుత్వం పొడిగించి మరో అవకాశం కల్పించాలని తెలంగాణ గిరిజన సర్పంచ్ ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డా. భూక్య సంతోష్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం చేయూత పెన్షన్ దరఖాస్తులకు ఈ నెల 31వ తేదీని చివరి గడువుగా ప్రకటించిందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని అనేక మంది అర్హులైన నిరుపేదలు అవసరమైన ధ్రువపత్రాలను సమకూర్చుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ముఖ్యంగా కుల, ఆదాయ ధ్రువపత్రాలతో పాటు సదరం సర్టిఫికెట్లు పొందడంలో జాప్యం జరుగుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువురాని, పేద కుటుంబాలకు చెందిన ప్రజలు సర్టిఫికెట్ల కోసం తహసీల్దార్ కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. అధికారులు అందుబాటులో లేకపోవడం, ఇతర అధికారిక పనుల్లో బిజీగా ఉండటం వంటి కారణాలతో సర్టిఫికెట్ల జారీ ఆలస్యమవుతోందని అన్నారు.దీంతో అర్హత ఉన్నప్పటికీ పలువురు నిరుపేదలు చేయూత పెన్షన్ పథకానికి దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని సంతోష్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ విషయాన్ని మానవతా దృక్పథంతో పరిశీలించి గడువును మరికొంత కాలం పొడిగించాలని, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి పథకం అందేలా మరో అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు





**భువనగిరి టౌన్ఆగస్టు 30, వార్త వేదిక సూర్య :** భువనగిరి పురపాలక పరిధిలోని సింగన్నగూడెం వద్ద నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఎంపికైన లబ్ధిదారులకు రేపు కేటాయించనున్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు ఇళ్ల కేటాయింపు, గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంపికైన లబ్ధిదారులకు కేటాయించిన ఇళ్లలో అధికారికంగా గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ఇళ్లను అందజేయనున్నారు.ఎన్నో రోజులుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుతో వారి కల నెరవేరనుంది. దీంతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

## హన్మాపూర్ బ్రిడ్జి వద్ద లారీల ఇష్టారాజ్యం

- రోడ్డుకు అడ్డంగా వాహనాలు నిలిపి ఇసుక బదిలీ.. ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు



**భువనగిరి టౌన్ ఆగస్ట్ 30, వార్త వేదిక సూర్య :**భువనగిరి పురపాలక లో హన్మాపూర్ బ్రిడ్జి కింద లారీ డ్రైవర్ల ఇష్టారాజ్యం కొనసాగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు అడ్డంగా లారీలను నిలిపి, ఒక లారీ నుంచి మరో లారీలోకి ఇసుకను బదిలీ చేస్తుండటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రహదారిపై లారీలను అడ్డంగా నిలిపివేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ఇసుక బదిలీ చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రహదారిపై లారీలను నిలిపి ఇసుక బదిలీ చేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న లారీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

## ముత్తిరెడ్డిగూడెంలో ఘనంగా బీరప్ప, అక్క మహంకాళి బోనాలు



**మోటకొండూరు,ఆగస్టు 30(వార్త వేధిక సూర్య):**మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ బీరప్ప, అక్క మహంకాళి బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో తలపై బోనాలు ఎత్తుకుని, డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా వెళ్లి స్వామి, అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఊరేగింపులో గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. పాడిపంటలు చల్లగా ఉండి, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని దేవుళ్లను ప్రార్థించారు. ఈ భక్తిపూర్వక కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు, యువజన సంఘాల నాయకులు, మహిళలు, భక్తులు మరియు గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు. అందరి సహకారంతో ఈ బోనాల పండుగ విజయవంతమైందని నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

## నోటీసులు అందుకున్న ఓటర్లకు అవగాహన కల్పించిన కౌన్సిలర్



**భువనగిరి టౌన్ ఆగస్టు 30, వార్త వేదిక సూర్య :**భువనగిరి పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డులో ౨ా×= ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లకు వార్డు కౌన్సిలర్ బురాన్ అవగాహన కల్పించారు. ఎన్నికల అధికారులతో మాట్లాడి నోటీసులు అందుకున్న ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ బురాన్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచించిన విధంగా నోటీసులు అందుకున్న వారు తమ వద్ద ఉన్న కుల ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్ట్ లేదా ఇతర గుర్తింపు/అర్హతకు సంబంధించిన పత్రాలను నిర్ణీత తేదీల్లో అధికారులకు సమర్పిస్తే సరిపోతుందని చెప్పారు. సంబంధిత పత్రాలను పరిశీలించిన అనంతరం అర్హులైన ఓటర్ల పేర్లు తుది ఓటర్ల జాబితాలో కొనసాగుతాయని వివరించారు.నోటీసుల్లోనే అధికారులు సంబంధిత తేదీలను స్పష్టంగా పేర్కొన్నారని, ఓటర్లు తమకు కేటాయించిన తేదీల్లో అధికారుల సమక్షంలో అవసరమైన పత్రాలను చూపించాలని సూచించారు. ఎవరి ఓటు కూడా అన్యాయంగా తొలగించబడదని, ఓటర్లు ధైర్యంగా ఉండాలని కౌన్సిలర్ బురాన్ కోరారు. ప్రక్రియలో భాగంగా విధులు నిర్వహిస్తున్న ఎన్నికల అధికారులకు ఓటర్లు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర మూడో మహాసభల జయప్రదం పై చౌటుప్పల్‌లో ఉద్యమనిధి సేకరణ





**చౌటుప్పల్ ఆగస్టు 30 వార్తా వేదిక సూర్య :** సెప్టెంబర్ 8,9,10 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, బచ్చనగొని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ లో ఏ ఐ వై ఎఫ్ వాల్ మహాసభ ల విజయవంతం కోరుతూ ఉద్యమనిది, విరాళాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 8వ తేదీన యాదగిరిగుట్ట పట్టణంలో భారీఎత్తున యువజన కవాతు నిర్వహిస్తున్నట్లు 9 10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి వచ్చిన ప్రతినిధులతో మహాసభలు ఉంటాయని, ఈ మహాసభ లకు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని పాలకులు అవలంబించే విద్యార్థి యువజన విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని వారు అన్నారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత ప్రధాన పాత్ర పోషిస్తుందని, దేశంలో ప్రజాస్వామ్య లౌకిక విలువల పరిరక్షణ కోసం ఏఐవైఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని. యువత చెడు వ్యసనాలకు చెడు మార్గాలకు దూరంగా ఉంటూ సమాజానికి తమ వంతు సేవ చేయాలని, దోపిడీ అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని ఆయన అన్నారు. సమగ్ర యువజన విధానం అమలు కోసం, విద్య వైద్య ఉపాధి హక్కుల సాధనకై ఏఐవైఎఫ్ నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని, ఇదే తరుణంలో యాదగిరిగుట్టలో జరిగే రాష్ట్ర మూడో మహాసభలు భవిష్యత్తు యువజన ఉద్యమాలకు దిక్సూచిగా నిలబడాలని వారు ఆకాంక్షించారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, బద్దుల సుధాకర్, టంగుటూరు రాములు, నీళ్ల బిక్షపతి, సూర్వి నర్సింహా,ఏఐవైఎఫ్ నాయకులు సింగపంగ రమేష్, గడ్డం యాదగిరి, లాలు, మండల అధ్యక్షులు గుండెబోయిన భాస్కర్,దాస రి కృష్ణ ఉబ్బు దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొట్టిన మినీ వ్యాన్

- డ్రైవర్‌కు గాయాలు.. ఆసుపత్రికి తరలింపు.



**మోత్కూరు, ఆగస్టు 30 (వార్త వేదిక సూర్య ) :** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని బీఎస్ఎన్ఎల్ టవర్ సమీపంలో ఆదివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వడ్లలోడ్‌తో మోత్కూరు నుండి తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామానికి వెళ్తున్న క్రమంలో మినీ వ్యాన్ (టి.ఎస్.07యు కే 1810) అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను బలంగా ఢీకొట్టింది. స్థానికుల వివరాల ప్రకారం. ఈ ప్రమాదంలో ఆ వ్యాన్ డ్రైవర్ కురిమిళ్ల నరేష్‌కు గాయాలయ్యాయి. గత కొద్దిరోజులుగా రాజన్నగూడెం బిబిభువనగిరి రోడ్డు నిర్మాణ పనులుకొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా రోడ్డులో మట్టి పనులు జరుగుతున్న నేపథ్యంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ క్రమంలో వ్యాన్ ఒకవైపునకు కృంగిపోవడంతో అదుపు తప్పి ట్రాన్స్‌ఫార్మర్‌ను బలంగా ఢీకొట్టి,పల్టీ కొట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రమాదంలో గాయపడిన డ్రైవర్ నరేష్‌ను 108 అంబులెన్స్‌లో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.ఈ ఘటనలో ట్రాన్స్ ఫార్మర్, పూర్తిగా ధ్వంసం అయ్యింది. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు. రోడ్డు నిర్మాణ పనుల సందర్భంగా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**మోటకొండూరు, ఆగస్టు 30(వార్త వేధిక సూర్య):**-మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పైళ్ల అరుణ, వెంకటరెడ్డి దంపతుల కుమారుడు రాజశేఖర్ రెడ్డి వివాహ వేడుక ఆదివారం భువనగిరి పట్టణంలోని శ్రీ సాయి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వివాహ మహోత్సవంలో నాంచారిపేట పాల సంఘం చైర్మన్ పైళ్ల సుదర్శన్ రెడ్డి, 6వ వార్డు సభ్యుడు పైళ్ల మహేష్ రెడ్డి,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**వలిగొండ: ఆగస్టు 30 ( వార్తా వేదిక సూర్య ):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఆరూరు గ్రామానికి చెందిన రవ్వ సత్యం, ఇటీవల అనారోగ్యంతో మరణించారు .వారి తో విద్యాసించిన 96 - 97 బ్యాచ్ వారి కుటుంబ సభ్యులకు రూ.53,500, /- అందజేశారు. ఈ కార్యక్రమంలో రవ్వసత్యం, క్లాస్ మెన్స్ బండి రవికుమార్, ఆవుల స్వామి, బోగారం స్వామి, కందడి పాండురంగారెడ్డి, లోతుకుంట లక్ష్మణ్, జాడ గణేష్, పల్సాం వెంకటేశం, పాండాల కుమారస్వామి, దొడ్డి అనిల్ కుమార్, సురుకంటి గణేష్, దామెర నరసింహ చారి, చిలకమర్రి ఉపేందర్, రాంపల్లి శేఖర్, జాడ ప్రవీణ్, సల్ల మచ్చ గిరి,జినుకల స్వామి, జినుకల ఐలయ్య, కసరబోయిన సోములు, దేశపాక శ్రీనివాస్, పి, కేశవులు, పెద్దిటి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 103 || సోమవారం || ఆగస్టు, 31, 2026



# యాదాద్రి భువనగిరి

# ప్రభుత్వ వైఫల్యాలపై సెప్టెంబర్ 2 నుంచి బిఆర్ఎస్ ఆందోళన

**- మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్**

**మోత్కూరు, ఆగస్టు 30 ( వార్త వేదిక సూర్య):** ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ 420 హామీలను ఇచ్చిందని, సెప్టెంబర్ 2 నాటికి వెయ్యి రోజులు కావొస్తున్నప్పటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ అన్నారు. ఆదివారం మోత్కూరు మండలం దాచారం గ్రామంలో బి.ఆర్.ఎస్. రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మూసీ ప్రక్షాళన ,హైడ్రా, 22ఏలో పేద ప్రజల ఇళ్లను, భూములను నిషేధితా జాబితాలో చేర్చి రాష్ట్ర ప్రజలతో ముఖ్యమంత్రి చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్రం కోసం తపించకుండా రియల్ ఎస్టేట్ బ్రోకర్ గా తయారై రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ లేకుండా కుట్రలు చేశారని ఆరోపించారు. కోటి 16 లక్షల ఇల్లు కట్టించుకున్న వాటిని కూడా 22 ఏ జాబితాలో చేర్చి ఆయా కుటుంబాలను ఆందోళన కలిగించే విధంగా చేస్తున్నారని తెలిపారు. రైస్ మిల్లులలో దాడులు చేస్తూ వారి నుంచి అక్రమ సంపాదన పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కిల్ యూనివర్సిటీ అడ్మిషన్లు రావడంలేదని పాలిటెక్నిక్ విద్యార్థులకు జీవో 97 తీసుకువచ్చి ఆయా విద్యార్థులను ఇబ్బందుల గురిచేస్తున్నారని, ఈ జి.ఓ ను తక్షణమే రదీయాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థులు బీటెక్ సెకండియర్ చదువుకునే సౌలభ్యం ఉండేదని , నేడు అలాంటి విద్యార్థులకు ఉన్నత చదువులు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

సిల్క్ యూనివర్సిటీలో పాలిటెక్నిక్ విద్యార్థులకు వెయ్యి మంది డెలివర్స్ బాయ్స్ ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెబుతు న్నారని, పాలిటెక్నిక్ విద్యార్థులు డెలివర్ బాయ్స్ గా అవకాశం ఇవ్వడం ఇది ప్రభుత్వానికి న్యాయమైన ప్రశ్నించారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బీమా, రైతుబంధు,సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. ఆసరా పెన్షన్లు పెంపు దళిత బంధు అమలు నేటికి జాడ పత్తా లేదన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమంపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, ఏ విషయంలోనా తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. రేవంత్ మాటలు చూస్తుంటే అర్థం పర్థం లేకుండా ఉన్నాయని అతనిని ఎర్రగడ్డ ఆసుపత్రిలో చూపించుకో వాల న్నారు . ప్రజావ్యతిరేక అవలంబిస్తున్న విధానాలపై బి ఆర్.ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు. సెప్టెంబర్ 2 నియోజకవర్గ కేంద్రాలపై ప్రదర్శనలు,3న కృష్ణా వాటర్ శ్రీశైలం తరలింపుపై. 4న, వికలాంగులు, వృద్ధులు, సమస్యలపై



సమావేశాలు 6న అన్ని గ్రామాలలో డంపింగ్ యార్డు లపై గ్రామపంచాయతీ ముందు ఆందోళన 7న మండల కేంద్రాలలో ప్రజా సమస్యలపై ప్రజావాణిలో వినతులు 8న జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలను అందజేయడంతోపాటు కలెక్టరేట్ ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపా రు. ప్రజా వ్యతిరేక విధానాలపై అవలంబిస్తున్న ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలనుంచి తిరుగుబాటు తప్పదని కిషోర్ కుమార్ హెచ్చరి ంచారు. ఈ సమావేశంలో బి.ఆర్ ఎస్ రాష్ట నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు తీపిరెడ్డి మేఘారెడ్డి, చిప్పలపల్లి మహేంద్ర నాథ్, కొనతం యాకూబ్ రెడ్డి, అడ్డగూడూరు మండల బి.ఆర్.ఎస్. అధ్యకులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మోత్కూరు పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను, మండల నాయకులు కొండ సోంమల్లు,దాసరి తిరుమలేష్, నల్ల మధు,బందెల శ్రీను, చొల్లేటి నరేష్,కూరెళ్ళ రమేష్, పొన్నాల వెంకటేశ్వర్లు,ఎస్.కె రజాక్ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## యూజీసీ నెట్‌బిబి జేఆర్ఎఫ్‌లో ప్రతిభ సాధించిన బోడ శ్రీ విద్య



**మోత్కూరు, ఆగస్టు 30 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన బోడ శ్రీరాములు కుమార్తె బోడ శ్రీ విద్య యూజీసీ నెట్--జేఆర్ఎఫ్ జూన్ 2026 పరీక్షలో 98.4 పర్సంటైల్ సాధించి ప్రతిభ చాటారు.చిన్ననాటి నుంచే విద్యలో రాణించిన శ్రీ విద్య, టీఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఎస్ ఐ ఎస్ లో విద్యనభ్యసించి, అనంతరం డిఆర్డిఏ ఆధ్వర్యంలోని హైదరాబాద్ లో ఆర్ డి జూనియర్ కాలేజీలో ఉచిత విద్య, స్కాలర్‌షిప్ సదుపాయంతో ఇంటర్ పూర్తి చేశారు. తదుపరి పిజెటి ఎస్ ఏ యు లో ప్రభుత్వ విద్యను అభ్యసించి బీఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేశారు.అనంతరం ఐజికెవి రాయ్‌పూర్‌లో ప్రభుత్వ సీటుతో ఎమ్మెస్సీ పూర్తి చేశారు. ప్రస్తుతం సెట్ లో 6వ ర్యాంక్ సాధించి, ఐజి కెవి రాయ్‌పూర్‌లో జెంట్రిక్,ప్లాంట్ బ్రీడింగ్ లో పి హెచ్.డి. చేస్తున్నారు.2025లో ఏ ఎస్ ఆర్ బి నెట్ యు జి సి నెట్ -- అసిస్టెంట్ ప్రొఫెసర్ అర్హత సాధించిన శ్రీ విద్య, తాజాగా శనివారం యు జి సి నెట్ --జె ఆర్ ఎఫ్ విడుదల చేసిన ఫలితాలలో 98.4 పర్సంటైల్ సాధించారు. ఈ సందర్భంగా శ్రీవిద్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్‌షిప్‌లు,ఉచిత విద్య, ప్రభుత్వ విద్యా సంస్థలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు..భవిష్యత్ లో ఐఏఎస్ అధికారిగా ఎంపికై ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని శ్రీ విద్య తెలిపారు. ఆమె విజయంపై కుటుంబ సభ్యులు,ఉపాధ్యాయులు, స్నేహితులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్ లో ఉన్న స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## వెంకటేశ్వరకాలనీ సంక్షేమ సంస్థ కమిటీ ఎన్నిక





**మోత్కూరు,ఆగస్టు 30 ( వార్త వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీ సంక్షేమ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన కమిటీ అధ్యక్షులు గట్టు వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా గనగాని నర్సయ్య,ఉపాధ్యక్షులుగా దేవరపల్లి విద్యాసాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దర్శనం వెంకన్న, కోశాధికారిగా కడారి నర్సయ్య, సహాయ కార్యదర్శిగా యాస అమరేందర్ రెడ్డిలతో పాటు కొంతమందిని కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## మాన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు



**మోత్కూరు, ఆగస్టు 30 ( వార్త వేదిక సూర్య ):** భారత ప్రధానమంత్రి ప్రతి ఆదివారం నరేంద్ర మోడీ నిర్వహిస్తున్న మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని మండలంలోని పనక బండలో బిజెపి నాయకులు వీక్షించారు ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ విదేశీ వస్తువులపై ఆధారపడకుండా భారతీయ ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, యువత ఉపాధిని బలోపతం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా, మండల ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం, గుంటి సతీష్, మార్గం సుజాత, బత్తిని హరికృష్ణ, మండల నాయకులు ఐలమ్మ, రాజమల్లు,నల్లమల అండాలు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురంలో బోనాల పండుగ సంబరాలు

**యాదాద్రి భువనగిరి/వార్త వేదిక సూర్య:-** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో ఆదివారం రోజు బోనాల పండుగ సందర్భంగా గ్రామస్తులు గ్రామ దేవతల చుట్టూరా ఎడ్లబండ్లను పసుపు కుంకుమలతో మామిడి తోరణాలతో అలంకరించి ప్రదక్షిణలు చేయడం జరుగుతుంది. అనంతరం మహిళలు బోనాలతో బయలుదేరి గ్రామ దేవతల చుట్టూరా ప్రదక్షిణలు చేసి అనంతరం బోనాలను గ్రామ దేవతలకు సమర్పించటం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు సుఖఃసంతోషలతో,ఆయురారోగ్యాలుతో, పాడిపంటలతో, కరువు కాటకాలు లేకుండా ఉండాలని,వాన దేవుడు సమృద్ధిగా వానలు కురిపించాలని గ్రామ దేవతలను పూజించి ప్రార్థించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొస్న లక్ష్మికిష్టయ్య, ఉప సర్పంచ్ బట్టు మహేష్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు, భారీఎత్తున పాల్గొన్నారు.



## నిరుపేద విద్యార్థులకు ఆర్థిక చేయూత



**మోత్కూరు, ఆగస్టు 30 ( వార్త వేదిక సూర్య):** శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అర్చకులు బ్రహ్మదేవుల వెంకటరమణ ఆచార్యులు తమ పిల్లల చదువులకు త్రీవ ఇబ్బందులు పడుతున్నారని స్థానికుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆలయ నిర్మాత ,ఎగమాటి రాంరెడ్డి, అరుణ దంపతులు ముందుకు వచ్చారు. వారి ఇద్దరి పిల్లల చదువులు పూర్తయ్యే వరకు (1.50) వేల రూపాయలు వెచ్చించి పూర్తి బాధ్యత తీసుకున్నారు. తక్షణం సహాయం కింద ఆదివారం ఆయనకు 25 వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ముప్ప వెంకటరెడ్డి , గుండా మల్లేశం, కోశాధికారి అమన గంటి వెంకట్ రెడ్డి, పులిపాటి లక్ష్మీ నారాయణ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# 22 ఏ నిషేధిత జాబితా నుంచి పేదల భూములను ఇళ్లను తొలగించాలి

**- భాజపా డిమాండ్**

**మోత్కూరు, ఆగస్టు 30 ( వార్త వేదిక సూర్య ):** నిషేధిత జాబితాలో ఉన్న అర్హులైన రైతుల భూములను పేదల ఇళ్ళను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిశీలించి నిషేధిత జాబితా నుంచి తొలగించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పనకబండ లో ఆ పార్టీ ముఖ్య కార్యకర్త సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఏళ్ల తరబడి రైతులు సాగుచేసుకుంటూ, హక్కు పత్రాలతో కొనసాగుతున్న రైతుల భూములను 22 ఏ. జాబితాలో ఉండటం వల్ల త్రీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల భూములను 22 ఏ నుంచి తక్షణమే నిషేధ జాబితా నుంచి తొలగించాలని, లేని యెడల రైతుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా, మండల ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం, ఉపాధ్యక్షులు గుంటి సతీష్, మార్గ సుజాత ,బత్తిని హరికృష్ణ ఐలమ్మ, రాజమల్లు తదితరు పాల్గొన్నారు.



## వల్లంభట్ల వేణుకు నివాళి

**మోత్కూరు/ అడ్డగూడూరు ఆగస్టు 30 ( వార్త వేదిక సూర్య)** అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన వల్లంభట్ల వేణు ఇటీవల అకాల మృతి చెందారు. ఆయన మృతిపట్ల రాష్ట్ర పోలీస్ అథారిటీ కమిటీ సభ్యులు డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్

**మోత్కూరు, ఆగస్టు 30 ( వార్త వేదిక సూర్య):** బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోన్నె బోయిన రమేష్ కుమార్తె భవానీ - అఖిల్ ముదిరాజ్ గార్ల వివాహ వేడుక ఆదివారం మండలంలోని పాటిమాట్ల డిపిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వేడుకలకు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి, అడ్డగూడూర్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ రఘునందన్ రెడ్డి మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి, కొనతం యాకూబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.











Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**